R.N.I.NO : APTEL16159

# జనసూర్య శ్రీ

janasurya. com

సంపుటి : 2 | సంచిక : 143 | అనంతపురము | సంపాదకులు : ఓగేటి భాస్కర | ఆదివారం 10 సెప్టెంబర్ 2023 | పేజీలు -10 | వెల : 5

# చంద్రబాబు అరెస్ట్



- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేసిన పోలీసులు
- నంద్యాలలో ఆయన బస చేసిన ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నేను ఏ తప్పూ చేయలేదు.. చంద్రబాబు
- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్ట్
- అర్ధరాత్రి వచ్చి పోలీసులు భయభ్రాంతులకు గురిచేశారన్న టీడీపీ అధినేత
- చంద్రబాబు తరపున రంగంలోకి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా
- ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్న సిద్ధార్థ లూథ్రా
- చంద్రబాబు అరెస్ట్‌పై ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆశ్చర్యం!
- కనీస సమాచారం లేకపోవడంపై గవర్నర్ విస్మయం!
- అరెస్ట్ చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి
- 2021లో కేసు నమోదు చేసినప్పటి నుండి అనుమతి తీసుకోని వైనం

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసు గంటా శ్రీనివాసరావు అరెస్ట్

**విజయవాడ**

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును పోలీసులు అరెస్ట్ చేశారు. నంద్యాలలో ఆయన బస చేసిన ఆర్కే ఫంక్షన్ హాల్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న పోలీసులు ఈ ఉదయం 6 గంటల సమయంలో అరెస్ట్ చేశారు. సీఆర్పీసీ సెక్షన్ 50(1) కింద ఆయనకు నోటీసు ఇచ్చి అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

బ్రేక్ ఫాస్ట్ అనంతరం చంద్రబాబును విజయవాడకు తరలించేందుకు సీబీఐ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అంతకుముందు చంద్రబాబును అరెస్ట్ చేయబోతున్నారన్న వార్తతో నంద్యాలలో కలకలం రేగింది. టీడీపీ నేతలు కాలువ శ్రీనివాసులు, భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా అఖిలప్రియ, జగత్ విఖ్యాత్‌రెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి తదితర నేతలను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

**నేను ఏ తప్పూ చేయలేదు.. చంద్రబాబు**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్పందించారు. తాను ఏ తప్పూ చేయలేదని పేర్కొన్నారు. పోలీసులు అర్ధరాత్రి వచ్చి భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. ఎందుకు అరెస్ట్ చేశారని అడిగానని, తానేం తప్పు చేశానని, ఆధారాలేవని ప్రశ్నించానని -మిగతా3లో

# ఆగని 'పవనం'



వెరవక బెదరక సాగిన వైనం

పలు సార్లు అడ్డగించినా

ఆగకుండా నడుచుకుంటూ ముందుకు సాగిన పవన్

బలవంతంగా అడ్డగించిన పోలీసులు రోడ్డు పైన బైఠాయించిన పవన్

పోలీసు వాహనంలో పవన్ , నాదెండ్ల మనోహర్ ను కొంత ముందుకు తీసుకెళ్లి అర్ధరాత్రి తర్వాత వదిలిపెట్టిన పోలీసులు

పోలీస్ వాహనం వెంటే పవన్ వ్యక్తిగత సెక్యూరిటీ

**అమరావతి సెప్టెంబర్ 9 జన సూర్య శ్రీ**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో చాలా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. అందులో భాగంగా హైదరాబాద్ నుంచి మంగళగిరి కి బయలుదేరిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ .స్పెషల్ చార్టెడ్ ఫ్లైట్ కు అనుమతి లేదని తెలియడంతో రోడ్డు మార్గాన బయలుదేరాడు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కాన్వాయ్ ను పోలీసులు అడ్డుకోవడంతో కోదాడ వైపు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం అనుమంచిపల్లి వద్ద పవన్ కళ్యాణ్ వాహనాన్ని మరోసారి పోలీసులు అడ్డుకున్నారు. వాహణ శ్రేణిని అడ్డుకోవడంతో పవన్ వాహనం దిగి ఆగకుండా ధైర్యంగా జాతీయ రహదారి మీదుగా నడుస్తూ. ముందుకు సాగిన వైనం. అయితే పోలీసులు బలవంతంగా నిలువరించడంతో జాతీయ రహదారిపై నే సేనాని బైఠాయించారు. రోడ్డుపై పడుకోవడం కూడా -మిగతా2లో

# దేశంలో ముంచుకొస్తున్న కరెంటు సంక్షోభం

## ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో కేంద్రం.

**అమరావతి ,సెప్టెంబర్ 9,( జన సూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి):-**

భారత దేశమంతా వర్షాభావ పరిస్థితులు నెల కొన్నాయి. పలు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. పూర్తిస్థాయిలో హైడల్ విద్యుత్తు ఉత్పత్తికి అవకాశం లేకుండా పోయింది. థర్మల్ విద్యుత్తు పై ఆధారపడవలసిన పరిస్థితి నెలకొంది . కానీ దేశవ్యాప్తంగా థర్మల్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు నిండుకున్నాయి. ప్రతి విద్యుదుత్పత్తి కేంద్రంలో కనీసం 20 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలుండాలి. కానీ రామగుండం ఎన్టీపీసీలో ఒక్కరోజుకు సరిపడా బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నాయి. పరిస్థితి క్లిష్టంగా ఉన్నదంటూ ఏకంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ తన రోజువారీ స్టాక్ నివేదికలోనే పేర్కొన్నది. ఇది కేవలం రామగుండంలోనే కాదు, దేశంలోని 52 ప్లాంట్లలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు -మిగతా3లో



# స్కాములు చేస్తే అరెస్టు చేయరా

- 'చంద్రబాబు అరెస్ట్ కక్ష సాధింపు చర్యగా కనిపించడం దౌర్భాగ్యం'
- స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో.. రూ. 371 కోట్లు నొక్కేసిన అవినీతిపరుడు బాబు
- కొన్ని మీడియా సంస్థలు చంద్రబాబు అరెస్ట్ తప్పు అంటూ వాదిస్తున్నాయి
- ఏ కారణం లేకుండా ఒక ప్రైవేటు కంపెనీ, ప్రభుత్వం తరపున రూ. 3000 కోట్లు ఎందుకు ఖర్చు చేస్తుంది
- ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, ఈడీలు విచారణలు జరిపి, అరెస్టులు చేశాయి
- విద్యుత్, మైనింగ్ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**తిరుపతి**

రాజకీయ అనుభవం ఉంటే, స్కాములు చేస్తే అరెస్టు చేయరా అని విద్యుత్, మైనింగ్ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో.. రూ. 371 కోట్లు నొక్కేసిన అవినీతిపరుడు బాబు అని విమర్శించారు. కొన్ని మీడియా సంస్థలు చంద్రబాబు అరెస్ట్ తప్పు అంటూ వాదిస్తున్నాయని మండిపడ్డారు. మొత్తం రూ. 3, 356 కోట్ల ప్రాజెక్ట్ లో 90 శాతం సీమెన్స్ కంపెనీ, 10 శాతం, అంటే రూ. 371 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయాల్సిన ప్రాజెక్టులో.. ప్రభుత్వ డబ్బును మాత్రం ఖర్చు -మిగతా3లో

# ఆగని 'పవనం'





-మొదటి పేజి తరువాయి

జరిగింది. అంతేకాకుండా రోడ్డుపైనే పోలీసులకు పవన్ కళ్యాణ్ కు మధ్య వాగ్వాదం జరిగినట్టు తెలిసింది. అయితే మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయానికి వెళ్లి తీరుతానని సేనాని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. దీంతో చేసేది లేక పోలీసులు అమంచిపల్లి వద్ద వైరాయించిన సేనాని పవన్ కళ్యాణ్ ను, పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ నాదెండ్ల మనోహర్ ను పోలీస్ వాహనంలో ఎక్కించుకొని కొంత దూరం మేర ముందుకు వెళ్లారు. అయితే పోలీసు వాహనం వెంటే మూడు కార్లలో సేనాని వ్యక్తిగత సెక్యూరిటీ ఫాలో కావడం జరిగింది. వీరితోపాటు ద్విచక్ర వాహనాలలో జనసైనికులు కూడా అనుసరించినట్లు తెలుస్తోంది.కొంత దూరం వెళ్లాక పవన్ కళ్యాణ్ ను , నాదెండ్ల మనోహర్ ను పోలీసు వాహనం నుంచి దించివేసి మంగళగిరి పార్టీ కార్యాలయానికి వెళ్లడానికి పోలీసులు అనుమతించినట్లు సమాచారం.

**పోలీసుల వాహనం ఎక్కే ముందు పవన్ వ్యాఖ్యలు**

క్రిమినల్ కి అధికారం ఇస్తే ఇలాగే ఉంటుంది

– పవన్ కళ్యాణ్

ఆంధ్రప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకోవడానికి కొద్దిసేపటి ముందు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అనుమంచిపల్లి దగ్గర మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు..

చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేస్తారని మేమేమీ ముందుగా ఊహించలేదు. వారాహి యాత్ర తదుపరి షెడ్యూల్ కోసం మేము ఆదివారం ఓ కార్యక్రమానికి ప్లాన్ చేసుకున్నాం.

నన్ను ఆపితే పోలీసులకి ఒకటే చెప్పా.. బెయిల్ మీద ఈ ముఖ్యమంత్రి బయట ఉన్నాడు. ఎంత సేపూ ఆ ముఖ్యమంత్రి జైలు గురించి ఆలోచిస్తాడు.

అందర్నీ జైలుకి పంపాలనే ఆలోచిస్తాడు. అతనో క్రిమినల్. విదేశాలకు వెళ్లాలన్నా కోర్టు అనుమతి తీసుకోవాలి. అలాంటి వాడి చేతిలో అధికారం ఉంది అది దురదృష్టం.



బెయిల్ మీద బయటకెళ్లే వాడికి ఎంతసేపూ అరెస్టులు చేయాలనే ఆలోచనలే ఉన్నాయి. తను క్రిమినల్ అయితే అందరూ క్రిమినల్స్ అవ్వాలని కోరుకుంటాడు. అదీ సమస్య చంద్రబాబు నాయుడి ని కలుస్తానని ఎలా ఊహిస్తారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్లడానికి ఎవరు అనుమతిస్తారు.

ఆంధ్రప్రదేశ్ రావడానికి రాష్ట్ర ప్రభుత్వం వీసా కావాలి అంటుందేమో?. కారణాలు చెప్పడం లేదు. రాకూడదు అంటున్నారు. రౌడీలు, గూండాలకు అధికారం ఇస్తే ఇలాగే ఉంటుంది

ట్రాఫిక్ అగిపోయింది. చాలా మంది బాధ పడుతున్నారు. ఫ్లయిట్ లో వెళ్తానంటే ఎక్కనివ్వలేదు. కారులో వెళ్తామంటే అనుమతివ్వడం లేదు. నడిచి వెళ్తామన్నా అనుమతి ఇవ్వడం లేదు. విశాఖలో కూడా ఇలాగే చేశారు. ఏం చేయాలి... గూండాలు, దోపిడి చేసే వారికి అధికారం ఇస్తే ఇలాగే ఉంటుంది. అది అందరికీ అర్థం అవుతోంది.

లి ఒకపక్క జాతీయ స్థాయిలో జీ 20 సమ్మిట్ జరుగుతోంది, దేశానికి చాలా ప్రతిష్టాత్మక సమ్మిట్ జరుగుతోంది. జీ20 దేశాల ప్రతినిధులు వస్తున్నప్పుడు ఇలాంటి పని చేయడం ప్రధాన మంత్రి స్ఫూర్తికి మచ్చ. ప్రధాన మంత్రి చాలా కష్టపడి తీసుకువస్తే అన్ని రాష్ట్రాలు సహకరించాలి. దురదృష్టం ఏమిటంటే గూండాలకి అధికారం ఇస్తే జీ 20 తాలూకు విశిష్టత వారికి ఏమర్థమవుతుంది,

పోలీసులు కో ఆపరేట్ చేయమని ఆపేశారు తప్ప ఏమీ చెప్పలేదు

## పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్‌ను మరో వాహనంలోకి మార్చిన పోలీసులు



**మంగళగిరి సెప్టెంబర్ 9 జనసృశ్రీ**

మార్గమధ్యంలో పవన్ కళ్యాణ్ , నాదెండ్ల మనోహర్ ను తరలిస్తున్న పోలీసు వాహనాన్ని అడ్డుకొన్న జనసేన శ్రేణులు. తమ నిరసన కార్యక్రమాలతో హోరెత్తించారు . ఇక వాహనంను ముందుకు కదలనివ్వరని గ్రహించిన పోలీసులు పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ లను మరో వాహనంలోకి తరలించారు. ఈ సందర్భంగా జనసైనికులు వీర మహిళలు తెల్లవారుజామున 1. 30 గంటలకు వర్షాన్ని సైతం లెక్కచేయక, పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు.

# స్కాములు చేస్తే అరెస్టు చేయరా

-మొదటి పేజి తరువాయి

చేయించి, రూ. 371 కోట్లు చంద్రబాబు అండ్ కో మింగేశారని తెలిపారు. ఏ కారణం లేకుండా ఒక ప్రైవేటు కంపెనీ, ప్రభుత్వం తరపున రూ. 3000 కోట్లు ఎందుకు ఖర్చు చేస్తుందని మంత్రి పెద్దిరెడ్డి ప్రశ్నించారు. ఈ చిన్న లాజిక్ కూడా తెలియకుండా, చంద్రబాబు స్కామ్ చేశాడని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, ఈడీలు విచారణలు జరిపి, అరెస్టులు చేశాయని తెలిపారు. –సీమెన్స్, డిజైన్ టెక్, స్కిల్లర్ కంపెనీల ప్రతినిధులను ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. వారంతా ఈ కుట్రలో పాత్రధారులు.. సీమెన్స్ కంపెనీ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని చెప్పారు. కేవలం ప్రభుత్వం 10 శాతం కింద ఇచ్చిన 371 కోట్ల రూపాయలను మింగేశారని, షెల్ కంపెనీల ద్వారా, హవాలా మార్గంలో డబ్బులు బదలాయించారని మండిపడ్డారు.

**చంద్రబాబుకే ఆ డబ్బులన్నీ..**

'హవాలా మార్గంలో ఆ డబ్బులన్నీ చంద్రబాబుకు, ఆ పార్టీ వారికి చేరాయి. ఇది చంద్రబాబు నాయుడు స్వయంగా చేసిన స్కాం కాబట్టే.. అయన ఈ విషయం పై ఏమి మాట్లాడలేదు. అయన పార్టీ వారిని పెట్టుకుని అడ్డగోలుగా వాదిస్తుంటే..



చంద్రబాబు సీఐడీని నిలదీశారని ఎల్లో మీడియా ప్రచారం చేసుకుంటుంది. ఐటీ నోటీసులు ఇస్తే... ఆ సర్కిల్ నోటీసు ఇవ్వకూడదని అడ్డోగొలు వాదనలు చేశారు. ప్రభుత్వ ధనాన్ని దొచేయలనే కుట్రతో ఈ మొత్తం వ్యవహారం జరిగింది. అన్ని ఆధారాలతోనే చంద్రబాబు నాయుడిని సీఐడీ అరెస్ట్ చేసింది చంద్రబాబు బంధువు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి, దత్త పుత్రుడు పవన్ కల్యాణ్, సీపీఐ నారాయణ, రామకృష్ణ వీళ్ళందరి కళ్ళకు స్కాము.. కక్ష సాధింపు చర్యగా కనిపించడం దౌర్భాగ్యం. పురంధేశ్వరి ఈ 371 కోట్లు చంద్రబాబు తిన్నారా లేదా అని చెప్పాలి. అప్పుడున్న సీపీఐ నారాయణ, ఇప్పుడు ఉన్న నారాయణ వేరు. అప్పటి నారాయణ కమ్యునిస్ట్ భావజాలం కలిగిన వారు. ఇప్పుడు చంద్రబాబు భావజాలంతో పని చేస్తున్నారు.

**ఓటుకు కోట్లు కేసులోనూ ఇదే అడ్డగోలు వాదన**

ఓటుకు నోటు కేసులో కూడా ఇదేవిధంగా అడ్డగోలుగా వాదించిన వ్యక్తి చంద్రబాబు. ఆనాడు కూడా ఎల్లో మీడియా ఇదేవిధంగా చంద్రబాబుకు మద్దతు తెలిపింది. ఎన్టీఆర్ ఘటన సమయంలో, ఇప్పుడు కూడా కొన్ని మీడియా సంస్థలు అదే పని చేస్తున్నాయి. రాజకీయ లబ్ది కోసం ఆయనను కుట్ర పూరితంగా అరెస్ట్ చేశారని మాట్లాడుతున్నారు సీఐడీ ఈ కేసును పూర్తి స్థాయిలో వెలికితీసి తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన్ను అరెస్ట్ చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఏపి ఫైబర్ నెట్ స్కాముల్లో కూడా అవకతవకలు జరిగాయి. అవికూడా విచారిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. పుంగనూరు అల్లర్ల సమయంలో ఒక్క వైఎస్సార్‌సపీ కార్యకర్త కూడా లేరు. రూట్ మ్యాప్ మార్చి పుంగనూరులోకి ప్రవేశించాలని నాడు చంద్రబాబు చూస్తే.. పోలీసులు అడ్డుకున్నారు. ఆరోజు టీడీపీ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య ఘటన జరిగింది' అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

# సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి జగన్ ఇంతే

**నంద్యాలలో చంద్రబాబు అరెస్ట్**

**వ్యక్తిగతంగా కక్ష సాధించడం కోసమేనన్న నాదెండ్ల**

**విపక్షాల గొంతు నొక్కుతున్నారని విమర్శలు**

**అరాచక పాలనను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపు**

**రేపు మంగళగిరిలో పవన్ కల్యాణ్ ప్రత్యేక సమావేశం**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్ట్ పై జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పందించారు. వ్యక్తిగతంగా కక్ష సాధించడం కోసమే చంద్రబాబును అరెస్ట్ చేశారని విమర్శించారు. విపక్షాల గొంతు నొక్కడమే వైసీపీ లక్ష్యమని, ఏపీలో జరుగుతున్న అరాచక పాలనను ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండించాలని నాదెండ్ల పిలుపునిచ్చారు. తెనాలిలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. గతంలో పవన్ కల్యాణ్ ను కూడా పోలీసులు అక్రమంగా నిర్బంధించారని తెలిపారు. "సీఎంగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి జగన్ తీరు ఇలాగే ఉంది. నెగెటివ్ ఆలోచనలు, నెగెటివ్ పనితీరుతో రాష్ట్రాన్ని నెగెటివ్ గ్రోత్ లోకి నెట్టేశారు. ఎప్పుడో మూడేళ్ల కిందట నమోదైన ఎఫ్ఐఆర్ ను తీసుకువచ్చి చంద్రబాబును అరెస్ట్ చేయడం వైసీపీ కక్షపూరిత వ్యవహార శైలికి పరాకాష్ఠ. ప్రజాసమస్యలపై మాట్లాడే విపక్షాల గొంతు నొక్కేందుకు ఈ ప్రభుత్వం పాలనా వ్యవస్థలను ఉపయోగించుకుంటోంది. దేశంలో ఓవైపు జీ20 సదస్సు జరుగుతోంది. రాష్ట్రానికి ఎలా పెట్టుబడులు తీసుకురావాలి, పరిశ్రమలను ఎలా రప్పించాలి అని ఆలోచించాల్సిన ప్రభుత్వం విపక్షాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. గతంలో పవన్ కల్యాణ్ జనవాణి కార్యక్రమం కోసం విశాఖపట్నం వస్తే ప్రజలను కలుసుకోనివ్వకుండా నిర్బంధించారు. మా నేతలపై హత్యాయత్నం కేసులు మోపారు. ఇప్పుడు చంద్రబాబు



విషయంలోనూ అంతే... ఆయనపై కక్ష సాధించేందుకు మూడ్నాలుగు నెలల నుంచి ప్రయత్నిస్తున్నారు. ఏదో ఒక విధంగా కేసులు పెట్టాలని చూస్తున్నారు. పోలీసులు ప్రొసీజర్ కు వ్యతిరేకంగా వెళ్లడం మంచిది కాదు" అని నాదెండ్ల పేర్కొన్నారు.

## జీ20 సదస్సును ప్రారంభించిన మోడీ.




**అమరావతి ,సెప్టెంబర్ 9,( జనసూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి):-** భారత్ తొలిసారిగా అతిథ్యమిస్తున్న జీ-20 శిఖరాగ్ర సదస్సు శనివారం ఢిల్లీ వేదికగా అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రపంచ దేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సదస్సును ప్రారంభించారు. తన ప్రసంగంతో మోడీ సదస్సును ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంలో మోడీ మొరాకోలో సంభవించిన భూకంపంపై స్పందించారు. మొరాకోలో భూకంపం సంభవించడం చాలా విరాచకరమని ప్రధాని మోడీ అన్నారు. భూకంపంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రకృతి విపత్తులో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ప్రకటించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మొరాకోకు భారత్ అండగా ఉంటుందని ఆపన్న హస్తం అందించారు. అంతకుముందు జీ-20 సదస్సు జరిగే భారత్ మండపం వద్ద ప్రపంచ దేశాధి నేతలకు ప్రధాని మోడీ స్వయంగా స్వాగతం పలికారు. ఈ ప్రదేశంలో బ్యాక్ గ్రౌండ్లో కోణార్క్ చక్రం స్పష్టంగా కనిపించింది. ఈ చక్రం కదలిక సమయం, పురోగతి, నిరంతర మార్పును సూచిస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కు సాదరంగా ప్రధాని మోడీ స్వాగతం పలికారు. వేదిక ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోణార్క్ గురించి బైడెన్కు వివరించారు.

## చంద్రబాబు అరెస్ట్.. విధ్వంసానికి టీడీపీ కుట్ర



**అమరావతి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రధాన సూత్రధారి, పాత్రధారి చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో విధ్వంసం సృష్టించడానికి టీడీపీ కుట్రకు తెరలేపింది. చంద్రబాబుని తీసుకొచ్చే మార్గంలో అల్లర్లకు పథక రచన చేసింది. పార్టీ కేంద్ర కార్యాలయం నుండి అన్ని జిల్లాల నేతలకు ఆదేశాలు అందినట్లు సమాచారం. పలు చోట్ల పోలీసులపై టీడీపీ గూండాలు దాడులకు పాల్పడ్డారు. ప్రజా జీవనాన్ని ఇబ్బంది పెట్టి.. శాంతి భద్రతల సమస్య సృష్టించాలంటూ టీడీపీ నేతలకు కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు అందినట్లు తెలిసింది. రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులను రెచ్చగొట్టి తద్వారా మైలేజ్ పొందాలని టీడీపీ ప్లాన్ చేస్తోంది. కాగా, నంద్యాలలో చంద్రబాబు బస చేసిన ఆర్కే పంక్షన్ హాల్ వద్ద ఆయన్ను అరెస్ట్ చేశారు సీఐడీ పోలీసులు. ఈ రోజు(శనివారం) తెల్లవారుజామున చంద్రబాబును అరెస్ట్ చేశారు పోలీసులు. సీఆర్‌పీసీ సెక్షన్ 50(1) నోటీస్ ఇచ్చిన సీఐడీ.. 1988 ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ చట్టం కింద చంద్రబాబు అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఏ-1గా చంద్రబాబు ఉండగా, ఏ-2గా అచ్చెన్నాయుడు ఉన్నారు.చంద్రబాబు పై 120(బి), 166, 167,418, 420, 465, 468, 201, 109, రీడ్‌విత్ 34 %ఖుఅం% 37 ఐపీసీ సెక్షన్ ల కింద కేసులు నమోదు చేశారు.

## చంద్రబాబు అరెస్ట్.. సంబురంగా స్వీట్లు పంచి పెట్టిన టీడీపీ నేత



**కృష్ణా:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం ప్రధాన సూత్రధారుడు, ఈ కేసులో ఏ1 నిందితుడు చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యారు. అవినీతి కేసులో అరెస్ట్‌కావడంతో.. సోషల్ మీడియాలోనూ కరెప్షన్ కింగ్ పేరుతో చంద్రబాబు ఆటాడేసుకుంటున్నారు. అయితే ఓవైపు పార్టీ అధినేత కోసం ఆందోళనకు టీడీపీ శ్రేణులు సిద్ధమవుతుంటే.. ఓ నేత మాత్రం స్వీట్లు పంచుతూ వేడుక చేశారు. శనివారం మధ్యాహ్నం విజయవాడ కోర్టు వద్ద ఈ ఆసక్తికర దృశ్యం కనిపించింది. టీడీపీ నేత చంద్రబాబునాయుడును అరెస్టు చేసినందుకు విజయవాడ కోర్టు వద్ద స్వీట్స్ పంచి పెడుతూ కనిపించారు టీడీపీ నేత ఆకుల వెంకటేశ్వర రావు. ఈ క్రమంలో ఆయన్ని అంతా విచిత్రంగా చూశారు. అయితే ఈ చర్య టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టి ఉద్రిక్తతలకు దారి తీసే అవకాశం ఉండడంతో.. ఆయన్ని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. ఆకుల వెంకటేశ్వరరావు తనను చంపేందుకు నారా లోకేష్ కుట్ర చేస్తున్నారంటూ ఈ మధ్యే ఆరోపణలు గుప్పించారు. 'పార్టీ కోసం ఆస్తులు పోగొట్టుకున్న. జూబ్లీ హిల్స్ లో 400 గజాల భూమిని చంద్రబాబు మనిషి కే ఎల్. నారాయణ లాకున్నారు. న్యాయం చేయాలని అడిగితే పట్టించుకోవడంలేదు. నన్ను వాడుకొని వదిలేశాడు. నాకు చంద్రబాబు అన్యాయం చేశారు. పార్టీ లేదు, ఏమీ లేదు అని వ్యాఖ్యానించిన అచ్చెనాయుడిని టీడీపీ అధ్యక్షుడిని చేశారు' అని ఆ సమయంలో ఆకుల వెంకటేశ్వరరావు వాపోయారు.

# దొంగ, దోపిడీదారు చంద్రబాబు.

**స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం.**

**రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి డిమాండ్.**

**అనంతపురం, సెప్టెంబర్ 9 ,(జనసూర్య శ్రీ ప్రతినిధి):-** లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇస్తామంటూ మోసగించిన దొంగ, దోపిడీ దారు. చంద్రబాబు అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గారు ధ్వజమెత్తారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్ట్ అయిన ఆయన సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉండడంతో వెంటనే డీటైన్ చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. శనివారం అనంతపురంలోని వైసీపీ కార్యాలయంలో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ.... చంద్రబాబు ఒక ఆర్థిక నేరగాడు అని చాలామంది చేసిన ఆరోపణలు ఈరోజు రుజువయ్యాయి. చంద్రబాబు షెల్ కంపెనీకి దాదాపు 2 వేల కోట్ల రూపాయలు బదిలీ చేసుకున్నారు. ఇందుకు గాను చంద్రబాబుకు 118 కోట్ల రూపాయలను ధన రూపంలో షెల్ కంపెనీ వారు అందజేశారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం, అమరావతిలో భవన నిర్మాణాలు టెండర్లను దక్కించుకున్న సంస్థలు కమీషన్ల రూపంలో చంద్రబాబుకు వాటాలు ఇచ్చారు. సిల్క్ డెవలప్‌మెంట్ పేరుతో 376 కోట్ల రూపాయలను అప్పటి చంద్రబాబు ప్రభుత్వం నిధులను పక్కదారి పట్టించింది. ఇంత జరిగినా కూడా తాము చాలా నిజాయితీ పరులమని కల్లిబొల్లి మాటలు చెబుతున్నారు చంద్రబాబు, లోకేష్, టిడిపి నాయకులు. చంద్రబాబును అరెస్ట్ చేయడం కుట్ర అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. 4 లక్షల 40 వేలమందికి టిడ్కో ఇళ్లు నిర్మాణం చేపడితే ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు రుణంగా ఇచ్చిన డబ్బు, ఒక్కొక్కరితో 25 వేల రూపాయల చొప్పున ముందుగా కట్టించుకున్న డబ్బు. ఇదంతా గుత్తేదారుల ఖాతాల్లో జమ కాగానే వారి నుంచి చంద్రబాబు జేబులోకి వెళ్లింది. 4 లక్షల 40 వేలమంది కడపుకొట్టే కార్యక్రమం ఇది.యువత గొంతు నొక్కే కార్యక్రమాన్ని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే చేశారు. ఈరోజు ఆయన తనయుడు లోకేష్ నాయుడు యువగళం పేరుతో తిరుగుతున్నాడు. చాలా స్కామ్‌లు చంద్రబాబు హయాంలో జరిగాయి.జగనన్న చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా ఉన్నాయి. మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లోకే డబ్బులు జమ చేస్తున్నారు. తెల్లకాగితంలా నిజాయితీగా ప్రజల సొమ్మును వారికే అందజేస్తున్నారు. ఆరోజు 3 లక్షల కోట్లు అప్పులు చేసిన చంద్రబాబు ఇన్ని సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేకపోయారు?.చంద్రబాబుకు తన అభివృద్ధి, తన కుటుంబ అభివృద్ధి, తన అనయాయుల అభివృద్ధి తప్ప ప్రజల సంక్షేమం పట్టదు. ప్రజలను వంచించి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారు. తప్పు చేసిన వాడు ఎప్పుడైనా దొరకక తప్పదు. చంద్రబాబు ముఖ్యమంత్రి హయాంలో అనేక స్కాంలు జరిగినా కోర్టుల నుంచి స్టే తెచ్చుకోవడం వల్ల బచావ్ అవుతూ వచ్చారు. చివరకు జగనన్న 30 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలిస్తుంటే దానిపై కూడా స్టే తెచ్చాడు చంద్రబాబు. ఇది చాలా చిన్న స్కాం మాత్రమే. రాప్తాడు సమీపంలో పేజ్ ఇండస్ట్రీస్‌కు 100 కోట్ల రూపాయల విలువైన 27 ఎకరాల భూమిని కేవలం 3 కోట్ల రూపాయలకు దారాదత్తం చేశారు. దీన్ని నిర్మాణం కాంట్రాక్ట్‌ను వంద కోట్ల రూపాయలతో షాపూర్జీ పాలాంజికి ఇచ్చారు. ప్రభుత్వం మారగానే ఈ రాష్ట్రంలో తాము ఎలాంటి నిర్మాణాలు చేపట్టమని ఈ కంపెనీ వెనక్కు వెళ్లిపోయింది. కేవలం చంద్రబాబు ఉంటేనే వీరు ముందుకు వస్తారు. ఎందుకంటే ఆయనతో వాటాలు దోచుకుని పంచుకోవచ్చని. జగనన్న వస్తే ఇవన్నీ బయటపడతాయనే ఇక్కడ చాప చుట్టేశారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ప్రాజెక్ట్ కాంట్రాక్ట్‌లను రద్దు పరుస్తూ విపరీతంగా అంచనాలు పెంచేసి రిత్విక్, ఎస్ఆర్‌సీ సంస్థలకు నామినేషన్ పద్దతిలో పనులు అప్పగించారు. ఇలాంటి దోపిడీలకు తార్కాణం ఈ జిల్లా నుంచే చాలా ఉన్నాయి. నిష్పక్షపాతంగా విచారణ జరిగి ఈయన ఉండాల్సిన చోటుకు పంపాలని భగవంతుడిని కోరకుంటున్నా నన్నారు.




# దేశంలో అన్ని వస్తువులపై పెరిగిన ధరలు

**జీడీపీలో వృద్ధి రేటు ఎలా సాధ్యం?**

**అమరావతి, సెప్టెంబర్ 9,( జన సూర్య శ్రీ ప్రత్యేక ప్రతినిధి):-** ఎన్నడూ లేని విధంగా అన్ని వస్తువులపై ధరలు భగ్గుమంటున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది పరిశ్రమలు మూతబడ్డాయి. ఉత్పాదకత క్షీణించింది. నిరుద్యోగం తాండవిస్తున్నది. ఎగుమతులు ఢీలా పడిపోయాయి. విదేశీ మారకం నిల్వలు నిండుకొన్నాయి. వాణిజ్యలోటు అంతకంతకూ పెరిగిపోతున్నది. రూపాయి విలువ అధఃపాతాళానికి పడిపోతున్నది. అయినప్పటికీ.. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైనట్టు జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్‌వో) ఏప్రిల్-జూన్‌కు సంబంధించి ఈ గణాంకాలను ఇటీవల వెలువరించింది. తమ ప్రభుత్వం అమలుచేస్తున్న విప్లవాత్మకమైన సంస్కరణల కారణంగానే దేశం వృద్ధిపథంలో పరుగులు పెడుతున్నదంటూ బీజేపీ పరివారం గొప్పలు చెప్పుకుంటోంది. అయితే, వృద్ధిరేటుకు సంబంధించి లోగుట్టును ప్రఖ్యాత ఆర్థికవేత్త అశోక మోదీ తాజాగా వివరించారు.

**దేశ ద్రవయోల్బణ ముఖచిత్రం.**

దేశవ్యాప్తంగా ఆహారోత్పత్తుల ధరలు భగ్గుమంటున్నాయి. దీన్ని ధృవపరుస్తూ జూలైలో రిటైల్ ధరల సూచీ దాదాపు 15 నెలల గరిష్ఠస్థాయి 7.44 శాతానికి చేరింది.

నిరుద్యోగం దేశంలో నిరుద్యోగిత రేటు 7.9 శాతంగా నమోదైంది. అర్హతలకు తగిన ఉద్యోగాల కోసం 22 కోట్లమంది వేచిచూస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. పరిశ్రమల మూత రోజుకు 300 చొప్పున తొమ్మిదేండ్ల మోదీపాలనలో ఏకంగా 10 లక్షల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతబడ్డట్టు నివేదికలు చెబుతున్నాయి.

ఎగుమతులు

గడిచిన మూడేండ్లలో ఎన్నడూలేనంతగా ఈ ఏడాది జూలై నెలలో భారత్ నుంచి ఆయా దేశాలకు జరిగిన ఎగుమతులు దారుణంగా పడిపోయాయి. ఫలితంగా ఆ నెలలో ఎగుమతులు గతంతో పోలిస్తే ఏకంగా 23 శాతం క్షీణించి 32.25 బిలియన్ డాలర్లకు తగ్గాయి.

వాణిజ్యలోటుజి

దేశ ఎగుమతులు, దిగుమతుల మధ్య అంతరం ఎంతకూ దిగిరావడంలేదు. దీంతో వాణిజ్యలోటు ఏడాదిన్నర వ్యవధిలో మూడింతలైంది. గత జూలైలో వాణిజ్యలోటు రూ. 1.72 లక్షల కోట్లకు చేరుకున్నది.

**ఎవరీ అశోక మోదీ?**

అశోక మోదీ ప్రఖ్యాత ఆర్థికవేత్త. అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ ఎకనమిక్ పాలసీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్)లో విధులు నిర్వహించారు.

**జీడీపీ గణనలో పొరపాట్లు**

'రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు 7.8 శాతంగా చెప్తున్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా భారత్‌ను అభివర్ణిస్తున్నారు. అయితే.. దేశంలో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. నిరుద్యోగం ఎన్నడూ చూడని స్థాయికి చేరింది. అయినప్పటికీ, జీడీపీ ఈ స్థాయిలో వృద్ధిరేటును నమోదు చేయడమేంటి? దీన్నిబట్టి జీడీపీ గణనలో లోటుపాట్లు ఉన్నట్టు అర్థమవుతున్నదని అశోక్ మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ఇండియా ఫేక్ గ్రోత్ స్టోరీ పేరిట ప్రాజెక్ట్ సిండికేట్ వెబ్‌సైట్‌లో ఓ పరిశోధనాత్మక కథనాన్ని వెలువరించారు. జీడీపీ గణనలో అంతర్జాతీయంగా రెండు ప్రామాణిక పద్ధతులను పాటిస్తారని ఆయన పేర్కొన్నారు. అందులో ఒకటి ఆర్థిక కార్యకలాపాలు (ఎకనమిక్ యాక్టివిటీ) కాగా, రెండోది వ్యయం (మార్కెట్ రేట్ల)కి సంబంధించినదని వివరించారు. సులభంగా చెప్పాలంటే ,

నిర్ణీత వ్యవధిలో జరిగిన మొత్తం ఉత్పాదకత, దానిపై ప్రజలు చేసిన వ్యయాన్ని పరిగణిలోకి తీసుకొని ఆ రెండింటిని సగటు చేయగా వచ్చిందే జీడీపీ వృద్ధిరేటుగా భావించాలని ఆయన అన్నారు. ఈ లెక్కన ఎన్ఎస్‌వో గణాంకాలను లోతుగా విశ్లేషిస్తే ఉత్పాదకత 7.8 శాతం కాగా, వ్యయం 1.4 శాతంగా నమోదైనట్టు చెప్పారు. దీన్ని సగటుగా గణిస్తే, వృద్ధిరేటు 4.6 శాతం మాత్రమేనని వెల్లడించారు. కరోనా అనంతరం ఏప్రిల్-జూన్ 2022లో నమోదుచేసిన వృద్ధిరేటు 13.1 శాతంతో పోలిస్తే, ఇది చాలా తక్కువ అని వివరించారు. అయితే, ఎన్ఎస్‌వో కేవలం ఉత్పాదకతను మాత్రమే పరిగణిలోకి తీసుకొని అదే పరిపూర్ణ జీడీపీగా చెప్పుకొచ్చిందని, అందులోనూ కొన్ని పొరపాట్లను గుర్తించినట్టు వెల్లడించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధిపొందడానికే బీజేపీ సర్కారు వృద్ధిరేటును తప్పుగా పెంచి చూపిస్తున్నదన్న విమర్శలు పెద్దయెత్తున వ్యక్తమవుతున్నాయి.

## రాజంపేట పార్లమెంటు పరిధిలో బిజెపి బలోపేతమే లక్ష్యం..

**అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమితులైన...**

**సాయి లోకేష్ కుమార్...**



**మదనపల్లి సెప్టెంబర్ 9 జనసూర్య శ్రీ :** అన్నమయ్య జిల్లా నూతన బిజెపి రథసారథిగా సాయి లోకేష్ కుమార్ నియమితులయ్యారు. అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులుగా సాయి లోకేష్ కుమార్ ను నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఉత్తర్వులు జారీ చేశారు. సాయి లోకేష్ కుమార్ గత ఐదేళ్లగా బిజెపి బలోపేతంపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి సాయి ప్రతాప్ స్వయాన అల్లుడైన సాయి లోకేష్ కు ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాలో భారీ అనుచర గణం ఉంది. ముఖ్యంగా రాజంపేట పార్లమెంటు ఎంపీగా ఆరుసార్లు గెలిచి రెండుసార్లు కేంద్రమంత్రిగా పనిచేసిన సాయి ప్రతాప్ కు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. వీరంతా సాయి లోకేష్ వైపే ఉంటున్నారు. కేంద్ర మంత్రులు, బిజెపి ముఖ్య నాయకులతో సాయి లోకేష్ కు మంచి పరిచయాలు ఉన్నాయి. ఈ పరిచాయాలను ఉపయోగిస్తూ ఈ పార్లమెంటు పరిధిలోని రైల్వే, జాతీయ రహదారులు, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై పలుమార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించారు. ఈ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో బిజెపిని బోలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో జరిగే పార్టీ కార్యక్రమాలు, శుభకార్యాలు, మృతి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తల కుటుంబీకులను పరామర్శించడం, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సాయి లోకేష్ కుమార్ పనితీరును గుర్తించిన బిజెపి అధిష్టానం అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా నియమించింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డుపై బైఠాయించిన జనసేన నాయకులు



**అనంతపురం సెప్టెంబర్ 9 జన సూర్య శ్రీ :**చంద్రబాబును కలవడానికి హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు రోడ్డు మార్గాన వెళుతున్న జనసేన అధినేత పవన్ ని పోలీసులు అడ్డుకున్నారని తెలిసి శనివారం రాత్రి స్థానిక సప్తగిరి సర్కిల్ లో రోడ్డుపై బైఠాయించి న జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అనంతపురం అర్బన్ ఇంచార్జ్ టి సి వరుణ్, రాష్ట్ర కార్యక్రమాల కార్యదర్శి భవాని రవికుమార్, తదితరులు

## మరో రూ.300 కోట్ల పెట్టుబడి

**'శ్రీ సిటీ ప్లాంటులో తొలి దశలో ఇప్పటికే రూ.300 కోట్లు**

**2026 నాటికి మరో రూ.300 కోట్లు ఖర్చు**

**వారణాసి:** స్విచ్‌లు, స్విచ్ బోర్డుల తయారీలో ఉన్న ప్యానాసోనిక్ ఎలక్ట్రిక్ వర్క్స్ ఇండియా సామర్థ్యం పెంపునకు ఆంధ్రప్రదేశ్‌లో మరో రూ.300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 'శ్రీ సిటీ ప్లాంటులో తొలి దశలో ఇప్పటికే రూ.300 కోట్లు వెచ్చించాం. 2026 నాటికి మరో రూ.300 కోట్లు ఖర్చు చేస్తాం. ఎగుమతుల కోసం ఈ కేంద్రాన్ని వినియోగించుకుంటాం. తొలుత మధ్య ప్రాచ్య, ఆఫ్రికా దేశాలకు ఉత్పత్తులను సరఫరా చేస్తాం' అని ప్యానాసోనిక్ ఎలక్ట్రిక్ వర్క్స్ ఇండియా పవర్ బిజినెస్ యూనిట్ డైరెక్టర్ రాజేశ్ నంద్వానీ వెల్లడించారు. శ్రీ సిటీ, డామన్, హరిద్వార్ ప్లాంట్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం 62 కోట్ల యూనిట్లు ఉంది.

-మొదటి పేజి తరువాయి

తెలుస్తోంది. ఒకవైపు దేశమంతా కరెంటు చీకట్లు కమ్ముకుంటున్నాయి. బొగ్గు నిల్వల్లేక విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు మూతపడితే దేశంలో మిగిలేది అంధకారమే. ఇప్పటికే తెలంగాణ మినహా అనేక రాష్ట్రాలు తీవ్ర విద్యుత్తు కొరతతో సతమతమవుతున్నాయి. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు ఇప్పటికే పవర్‌హాలిడే ప్రకటించగా , కరెంటు కోతలను నిరసిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు తీవ్రమవుతున్నాయి. అసోంలో లోడ్‌షెడ్డింగ్ ప్రకటించారు. తాజాగా మధ్యప్రదేశ్‌లో విద్యుత్తు కోతలు తీవ్రమయ్యాయి.

**తెలంగాణలోనూ ఇదే పరిస్థితి .**

మోదీ సర్కారు ముందుచూపు ఏమైంది?

కరెంటు సరఫరామీద బొగ్గు కత్తి వేలాడుతోంది. కేంద్రప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. బొగ్గును దిగుమతి చేసుకోవాలని రాష్ట్రాలకు ఉచిత సలహా పడేసి మిన్నకుండి పోయింది. బొగ్గు ఎవరి దగ్గరున్నది? దిగుమతి ఎవరి నుంచి? అదానీ నుంచేనా? దేశంలో కరెంటు సంక్షోభం తరుముకొస్తోంది. ప్రభుత్వరంగ థర్మల్ విద్యుత్తు కేంద్రాలను బొగ్గుమసి కమ్మేస్తోంది. తీవ్ర బొగ్గు కొరత ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. అనేక థర్మల్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు ఒకటిరెండు రోజులకే సరిపోతాయని ఏకంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ)యే ఆందోళన వ్యక్తంచేసింది. ప్రతి కేంద్రంలో 20 రోజులకు సరిపడా నిల్వలు ఉండాలి. కానీ, ప్రభుత్వరంగంలోని 52 కేంద్రాల్లో రెండురోజులకు సరిపడా నిల్వలు కూడా లేవని, ఈ ప్లాంటు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాయని హెచ్చరించింది. విద్యుత్తు రంగంలో అప్రతిహత ప్రగతి సాధించామని, అనేక సంస్కరణలు చేపట్టామని చెప్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మాత్రం ఈ బొగ్గు కొరత ఘంటారావాలు వినపడటం లేదు. దేశవ్యాప్తంగా సుమారు 180 ప్రభుత్వరంగ (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు) థర్మల్ విద్యుత్తు కేంద్రాలుండగా, అందులో 52 ప్లాంట్లలో బొగ్గు నిల్వలు అడుగంటాయని సీఈఏ విడుదల చేసిన రోజువారీ బొగ్గు నిల్వల నివేదికలో హెచ్చరించింది. ఈ పరిస్థితిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వరంగ విద్యుత్తు కేంద్రాలను నష్టాల్లో ముంచి, ప్రైవేటు రంగానికి కట్టబెట్టడానికే ఇలాంటి పరిస్థితిని సృష్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రమాదం అంచున విద్యుత్తు వ్యవస్థ?

# దేశంలో ముంచుకొస్తున్న కరెంటు సంక్షోభం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని 180 విద్యుత్తు కేంద్రాల మొత్తం విద్యుదుత్పత్తి సామర్థ్యం 2,05,946 మెగావాట్లు. 52 ప్లాంట్లలో బొగ్గు కొరత తీవ్రంగా ఉన్నదని సీఈఏ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నది. ఈ 52 ప్లాంట్లు బొగ్గు నిల్వల విషయంలో క్లిష్ట పరిస్థితి లో ఉన్నట్లు హెచ్చరించింది. థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో బొగ్గు నిల్వలకు సంబంధించి ప్రతిరోజూ సీఈఏ నివేదిక విడుదల చేస్తుంది. బుధవారం (6.9.2023) నాటి నివేదికలో 52 ప్లాంట్లలో బొగ్గు నిల్వలు అడుగంటే ప్రమాదం ఉన్నదని హెచ్చరించింది. అంటే మొత్తం థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో 29 శాతం ప్లాంట్లలో బొగ్గు నిల్వలు అడుగంటే ప్రమాదంలో ఉన్నాయి.

రాష్ట్రాల వారీగా రాజస్థాన్‌లో కాళీసింధ్, సూరత్‌ఘర్, ఛాబ్రా-2 కేంద్రాల్లో బొగ్గు నిల్వలు గణనీయంగా పడిపోయాయి. ఈ మూడు ప్లాంట్ల సామర్థ్యం 3,840 మెగావాట్లు. ఇక్కడ 20 రోజులకు సరిపడా నిల్వలు ఉండాలి. కానీ కాళీసింధ్, సూరత్‌ఘర్ ప్లాంట్లలో బఫర్ నిల్వల్లో 20 శాతం, ఛాబ్రాలో 24 శాతం మాత్రమే నిల్వలు ఉన్నాయి.

మధ్యప్రదేశ్‌లో శ్రీసింగాజీ ప్లాంటు సామర్థ్యం 2,520 మెగావాట్లు. ఇక్కడ సగటున 85 శాతం పీఎల్‌ఎఫ్‌తో రోజుకు 37.6 వేల టన్నుల చొప్పున కనీసం 751.5 వేల టన్నుల బొగ్గు నిల్వలుండాలి. కానీ 80 వేల టన్నులు (11 శాతం) మాత్రమే నిల్వలు ఉన్నాయి. దీంతో ఈ ప్లాంటు ఎప్పుడు మూతపడుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది.

మహారాష్ట్రలోని ఖాపర్‌ఖేడా, పారస్, పర్లీ థర్మల్ స్టేషన్లలో 20 రోజులకు సరిపడా ఉండాల్సిన బొగ్గులో వరుసగా 23 శాతం, 16 శాతం, 21 శాతం మాత్రమే అందుబాటులో ఉన్నది. దీంతో వీటిని బ్యాక్‌డౌన్ చేయాల్సి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు థర్మల్ కేంద్రాల్లోనూ బొగ్గు నిల్వలు అతి తక్కువగా ఉన్నాయి. 5,810 మెగావాట్ల సామర్థ్యం ఉన్న ఈ మూడు కేంద్రాలకు 20 రోజులకు 1,703.3 వేల టన్నుల బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండాలి. కానీ 131 వేల టన్నుల బొగ్గు మాత్రమే.. అంటే కేవలం 8 శాతం నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఇవి రెండు రోజులకు కూడా సరిపోవు. అందుకని ప్రతి రోజు కొనడానికి ఎపి సిద్ధంగా ఉంది. కర్ణాటకలోని బళ్లారి, ఎర్మారస్ థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో 13 శాతం, 14 శాతం నిల్వలు మాత్రమే ఉన్నాయి. వీటి సామర్థ్యం 3,300 మెగావాట్లు. తమిళనాడులోని మొత్తం నాలుగు థర్మల్ ప్లాంట్లనూ బొగ్గు కొరత వేధిస్తున్నది. మొత్తం 4,320 మెగావాట్ల సామర్థ్యంగల ఈ ప్లాంట్లలోనూ 21 శాతం నిల్వలే ఉన్నాయి. 1,580 వేల టన్నులకుగాను, 413 వేల టన్నుల బొగ్గు మాత్రమే అందుబాటులో ఉన్నది. పశ్చిమబెంగాల్‌లోని 6 థర్మల్ కేంద్రాలను బొగు కొరత వేధిస్తున్నది. మొత్తం 4,810 మెగావాట్ల సామర్థ్యం ఉన్న ప్లాంట్లకు 20 రోజులకు 1,326.4 వేల టన్నుల బొగ్గు అందుబాటులో ఉండాలి. కానీ 141.2 వేల టన్నులు, అంటే 11 శాతం మాత్రమే అందుబాటులో ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) ఆధ్వర్యంలో 49,430 మెగావాట్ల సామర్థ్యంతో ప్లాంట్లు ఉన్నాయి. ఇందులో కుడ్గి (2,400 మెగావాట్లు)లో 581.3 వేల టన్నుల బొగ్గు నిల్వ ఉండాలి. కానీ 55.8 వేల టన్నులు.. అంటే 9 శాతం మాత్రమే అందుబాటులో ఉన్నది. తెలంగాణలోని రామగుండం పవర్ స్టేషన్ (2,600 మెగావాట్లు)లో 12 రోజులకు సరిపడా బొగ్గు 394.2 వేల టన్నులు ఉండాలి. కానీ ఇక్కడ 23 శాతం, అంటే 90.8 వేల టన్నులు మాత్రమే నిల్వ ఉన్నది. 85 శాతం పీఎల్‌ఎఫ్‌తో చూసుకున్నా , కనీసం రోజుకు 32.9 వేల టన్నుల బొగ్గు కావాలి. అంటే మూడు రోజులకు సరిపడా బొగ్గుకూడా అందుబాటులో లేదన్నమాట. దేశవ్యాప్తంగా 44 ప్లాంట్లలో బొగ్గు కొరత వేధిస్తున్నది. ఇవన్నీ దేశీయ బొగ్గుతో నడిచేవే ప్లాంట్లే.విదేశీ బొగ్గుతో నడిచేవాటిలో మరో 8 ప్లాంట్లు బొగ్గు కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. ముంద్రా-1, 2 ప్లాంట్లలో 5 శాతం, మరీ దారుణంగా ముంద్రా-3లో 4 శాతం బొగ్గు మాత్రమే అందుబాటులో ఉన్నది. దేశీ, విదేశీ క్యాటగిరీలు కలుపుకొని దేశవ్యాప్తంగా 52 ప్లాంట్లు సరిపడా బొగ్గు నిల్వలు లేక అల్లాడుతున్నాయి. ఏ క్షణంలోనైనా బొగ్గు లేక షట్‌డౌన్ చేసే ప్రమాదం పొంచి ఉన్నది.

చేష్టలుడిగిన కేంద్రం

బొగ్గు గనులను వేలం వేయడం దగ్గరి నుంచి, విద్యుత్తు ప్లాంట్లకు ఏ గనుల నుంచి బొగ్గును సరఫరా చేయాలనే అంశం వరకు నిర్ణయాధికారమంతా కేంద్రానిదే. కానీ, బొగ్గు నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచే విషయంలో మాత్రం మోదీ సర్కారు మౌనముద్ర వహిస్తున్నది. ప్రభుత్వరంగంలోని 180 థర్మల్ ప్లాంట్లకు రోజుకు 254.07 లక్షల టన్నుల బొగ్గు అవసరం. విద్యుత్తు ఉత్పత్తిలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా ఉండాలంటే, కనీసం 516.06 లక్షల టన్నుల బొగ్గు నిల్వలను అందుబాటులో ఉండాలి. కానీ ఇప్పుడు అందుబాటులో ఉన్న నిల్వలు 279.20 లక్షల టన్నులు మాత్రమే. అంటే ఉండాల్సిన నిల్వల్లో 54 శాతం మాత్రమే ఉన్నాయన్నమాట. ఇందులో అత్యంత దారుణ స్థాయిలో ఉన్నవి 52 ప్లాంట్లు అని సీఈఏ నివేదిక కుండబద్ధలు కొట్టి నట్లు పేర్కొంటోంది. డిమాండ్ పెరుగుతున్నా, ఏడాదికా ఏడాది విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్నదని కేంద్రమే చెప్పుకొంటున్నది. కానీ అందుకు అనుగుణంగా ఉత్పతిని పెంచేందుకు, బొగ్గును సమకూర్చేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. తాజాగా దేశంలో 221.35 గిగావాట్ల గరిష్ఠ డిమాండ్ ఏర్పడింది. పేరుకే మొత్తం 4,23,359 మెగావాట్ల సామర్థ్యం (ప్రభుత్వ, ప్రైవేటు రంగాలను కలుపుకొని) ఉన్నదని చెప్పడం తప్పితే. కనీసం 2,21,350 మెగావాట్ల పీక్ డిమాండ్‌కు తగినట్టుగా కూడా విద్యుత్తును సరఫరా చేయలేకపోవడం బీజేపీ ప్రభుత్వ వైఫల్యమేనని విద్యు త్తు రంగ నిపుణులు విమర్శిస్తున్నారు.

2014-15లో దేశవ్యాప్తంగా ఒకరోజు గరిష్ఠ డిమాండ్ 1,48,166 మెగావాట్లు రాగా. ఇందులో 1,41,160 మెగావాట్ల డిమాండ్‌ను మాత్రమే అందుకోగలిగాం. అంటే 7,006 మెగావాట్ల లోటు (మొత్తం డిమాండ్‌లో 4.7 శాతం) తలెత్తింది. 2022-23 నాటికి గరిష్ఠ డిమాండ్ 2,15,888 మెగావాట్లుగా ఉంటే, 2,07,231 మెగావాట్లను మాత్రమే అందుకోగలిగాం. అంటే 8,657 మెగావాట్ల లోటు (మొత్తం డిమాండ్‌లో 4 శాతం) కనపడుతున్నది.


విద్యుత్తు వినియోగాన్ని పరిగణనలోకి తీసుకొంటే, 2014-15లో 10,68,923 మిలియన్ యూనిట్ల విద్యుత్తు అవసరం ఉంటే, 10,30,785 మిలియన్ యూనిట్ల విద్యుత్తు మాత్రమే అందుబాటులో ఉన్నది. 38,138 మిలియన్ యూనిట్ల కొరత ఏర్పడింది. ఇది మొత్తం డిమాండ్‌లో 3.6 శాతం. 2022-23 నాటికి మొత్తం 15,11,847 మిలియన్ యూనిట్లు అవసరం ఉండగా, 15,04,264 మిలియన్ యూనిట్లు మాత్రమే అందించగలిగారు. అంటే 7,583 మిలియన్ యూనిట్లు విద్యుత్తు కొరత ఏర్పడింది.

# ఇక ఎన్నికల నియంతృత్వం

'ఎన్నికల్లో పాలక పార్టీ ఆధిక్యతను సాధించి, చట్టపరంగా అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటికీ, ప్రజాస్వామ్యం పేరుతో నియంతృత్వ మార్గంలో నడుస్తోంది. ఎమర్జెన్సీలో లాగా పరిపాలనా వ్యవస్థ ఆధిపత్యం పెరుగుతోంది? భారత రాజ్యాంగ దృక్పథానికి భిన్నంగా అధిక సంఖ్యాకుల సమాజాన్ని పెంచిపోషిస్తోంది. రాజకీయ ప్రయోజనాల కోసం అనుసరిస్తున్న ఈ విధానం నిజంగా ప్రజాస్వామ్యమా? నేనైతే ఎన్నికల నియంతృత్వంలోకి జారిపోతున్నామని భావిస్తున్నాను' అని ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎ.పి.షా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ ప్రజాసేవకుడు, విద్యావేత్త డి.ఎస్. బోర్కర్ స్మారకార్థం 'భారత దేశం కోసం నా దృష్టి: 20047' అన్న అంశంపై ఇటీవల ఆయన చేసిన ఉపన్యాసంలో సంక్షిప్తంగా మరి కొంతభాగం. 'భారత దేశం హిందువుల జన్మస్థలం కాదని ఎవరూ అనలేదు. హిందువులు తమ విశ్వాసాన్ని కొనసాగించడంలో సంక్షోభాన్ని ఎదుర్కొన్నట్టు ఎలాంటి ఆధారాలూ లేవు. ముస్లింల జనాభాతో పాటు, లవ్ జిహాదీ పెరుగుతోందని ప్రచారం మాత్రం జరుగుతోంది. హిందూ జాతీయవాదమనండి, హిందూ సమర్థకులనండి వారికిక్కడ స్థానముంది. ఇక్కడ వారి గొంతు వినిపిస్తోందనడానికి వారి భావప్రకటనా స్వేచ్ఛే రుజువు. మైనారిటీల నోరుమూయించడానికి హిందూ తీవ్రవాద మూకల రాజ్యాధిపత్యం ముందుకు వస్తోంది. మైనారిటీలు ఏం తినాలి, ఏం తినకూడదు, ఏ దుస్తులు వేసుకోవాలి, ఏం వేసుకోకూడదు, ఏ భాష మాట్లాడాలి, ఎవరిని పెళ్ళి చేసుకోవాలి, ఎవరిని చేసుకోకూడదంటూ సజాతి సంస్కృతిని వారిపైన రుద్దుతున్నారు. ఇది ఘర్షణకు దారితీస్తోంది. ఈ ప్రమాదం గురించి అంబేద్కర్ కూడా హెచ్చరించారు. ఎన్నికల్లో ఆధిక్యతను సాధించిన పాలక పార్టీ చట్టపరంగా ప్రజాస్వామ్య అధికారాన్ని చేజిక్కించుకుంది. ప్రజాస్వామ్యమని చెప్పుకుంటూ నియంతృత్వ మార్గంలో నడుస్తోంది. ఎమర్జెన్సీలో లాగా పరిపాలనాధిపత్యం పెరుగుతోంది. భారత రాజ్యాంగ దృక్పథానికి భిన్నంగా రాజకీయ సంస్కృతిని, అధిక సంఖ్యాకుల సమాజాన్ని పాలనా వ్యవస్థ పెంచి పోషిస్తోంది. చట్టబద్ధమైన రాజకీయ ప్రయోజనాల కోసం అనుసరిస్తున్న ఈ విధానం ప్రజాస్వామ్యమా? మనం ఒక ఎన్నికల నియంతృత్వంలోకి జారిపోతున్నామని నేను భావిస్తున్నాను. తమ ప్రయోజనాలకు అనుగుణంగా నిబంధనలను రూపొందిస్తున్నారు. ప్రైవేటు రంగం, పెద్ద పెద్ద పత్రికలు నోరెత్తడం లేదు. నోరెత్తాల్సిన వారు, ప్రశ్నించేవారు, నిరసనకారులు అనేక రకాల ఇబ్బందుల్లో పడిపోయారు. ఎలెక్టోరల్ బాండ్ల విషయంలో పారదర్శకత లేకపోవడాన్ని మనం గమనించాం. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని నీరుకార్చడం గమనించాం. ప్రధాన ఎన్నికల కమిషన్ ఎంపిక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ చేసిన ప్రతిపాదననూ గమనించాం. అధికారులు జవాబుదారీగా వ్యవహరించవలసిన లోక్‌పాల్, కేంద్ర సమాచార కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ వంటి వాటిని కాగితాలకు పరిమితం చేశారు. బిజెపియేతర పాలిత రాష్ట్రాలలో పక్షపాత ధోరణితో వ్యవహరించే వారిని గవర్నర్లుగా నియమించి, వారి ద్వారా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను శాసిస్తూ ఫెడరల్ సంబంధాలను నాశనం చేశారు. రాజకీయ ప్రత్యర్థులపైన, స్వతంత్ర పత్రికా వ్యవస్థపైన, అసంతృప్తవాదులపైన సిబిఐ, ఇడి, ఎన్ఐఎలను ప్రయోగిస్తున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం కొత్తకాకపోయినా, ప్రస్తుతం అనూహ్యంగా తయారయ్యాయి. కొన్ని మినహాయింపులు ఉన్నప్పటికీ పత్రికలు కానీ, ఎలక్ట్రానిక్ మీడియా కానీస్వతంత్రంగా వ్యవహరించలేకపోతున్నాయి. విద్వేషాలు పెరగడానికి మీడియా కూడా కారణమవుతోంది. ప్రజాస్వామ్య వైఫల్యానికి ఇవ్వన్నీ దోహదం చేస్తున్నాయి. తనకు ఇబ్బందికరంగా ఉన్న భావ వ్యక్తీకరణను అణచివేస్తూ, నిరసనకారులను నేరస్థులని ముద్రవేసే ధోరణి కనిపిస్తోంది. నిరసనగా టూల్‌కిట్‌ను పంపిణీ చేస్తున్నాడని దిశ రవిని అరెస్టు చేయడం, కరోనా చికిత్సగా ఆవు మూత్ర సేవనాన్ని ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం, సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వాన్ని విమర్శించిన పత్రిసియ ముఖిం వంటి జర్నలిస్టులను అరెస్టు చేయడం, సంఘ సేవకుడు హర్ష మందిర్‌పైన దాడి చేయడం, హాస్యనటుడు మున్వర్ ఫరూకిని అరెస్టు చేయడం, రైతుల ఆందోళన సమయంలో, జమ్ముకశ్మీర్‌లో, మణిపూర్‌లో ఇంటర్‌నెట్‌ను నిలిపివేయడం వంటి లెక్కలేనన్ని ఉదాహరణలున్నాయి. ఎప్పుడో 150 సంవత్సరాల క్రితం నాటి పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలు రావడం మంచిదే. నూతన చట్టాల తయారు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు, కొత్త సీసాలో పాత సారా నింపి ఇస్తున్నారు. వలసవాద పాలనకు అవశేషాలకు ముగింపుగా మెకాలే విద్యా విధానాన్ని విమర్శించినప్పటికీ, కొత్త చట్టాలు అదేభాషలో పునరుద్ధరిస్తున్నారు. నూతన చట్టాలు మరింత సంక్లిష్టతను తెచ్చిపెడుతున్నాయి. దేశద్రోహ నిరోధక చట్టాలలో ఉన్నటువంటి నిబంధనలతో వ్యక్తి స్వేచ్ఛను పెంచడానికి బదులు తగ్గించేస్తున్నాయి. హోం మంత్రిత్వ శాఖ తెచ్చే నూతన చట్టాల వల్ల నేరస్థులను సంస్కరించడానికి బదులు వారిని నిర్బంధించి, కఠినంగా శిక్షిస్తున్నారు. చివరి రక్షణ కోటగా న్యాయ వ్యవస్థ గోప్యత హక్కు చట్టంవంటి వాటిపైన సుప్రీంకోర్టు ఇటీవల మంచి తీర్పులను వెలువరించింది. మణిపూర్, హర్యానాలో జరిగిన సంఘటనలకు సంబంధించి, విద్వేష ప్రసంగాలపైన, భీమాకోరెగాన్ కేసులో బెయిల్ మంజూరు చేయడం వంటి మంచి ఆదేశాలను జారీ చేసింది. అయితే పాలనా వ్యవస్థలో జరుగుతున్న అతిపోకడలను న్యాయవ్యవస్థ పూర్తిగా నిలుపుదల చేయలేకపోయింది. ఎలెక్టోరల్ బాండ్ల విషయంలో, పౌరసత్వం సవరణ చట్టం విషయంలో వాదనలను వెంటనే వినడానికి సుముఖత చూపలేదు. న్యాయంకోసం పోరాడే తీస్తాసెతల్వాద్ వంటి వారిని ధ్యేయంగా పెట్టుకుని పెట్టిన కేసును న్యాయస్థానాలు కొట్టివేయకుండా, ఆచరణలో ప్రభుత్వానికి మద్దతుగానే వ్యవహరించాయి. మానవ హక్కుల కోసం పోరాడే వారిని పీడించడానికి తీవ్రవాద వ్యతిరేక చట్టాలు, ముఖ్యంగా 'ఉపా' చట్టం వాటిని మోపుతున్నారు. 'ఉపా' కింద ఎవరినైనా అరెస్టు చేస్తే, నిరవధికంగా నిర్బంధిస్తున్నారు. ఢిల్లీ అల్లర్లు, భీమాకోరెగాన్ కేసులతో పాటు అనేక కేసుల్లో 'ఉపా'ను ప్రయోగిస్తున్నారు. భీమాకోరెగాన్ కేసులో సుధాభరద్వాజ్ వంటి కొందరికి బెయిల్ మంజూరైనా, స్టాన్‌స్వామి పైన విచారణ జరగకుండానే జైల్లో మరణించారు. ఇదివరలా హైకోర్టులు స్వతంత్రంగా వ్యవహరించలేకపోతున్నాయి. ఇలాంటి వాటి వల్ల నా న్యాయమూర్తి పదవి హైకోర్టుకు పరిమితమైపోయింది. ఎమర్జెన్సీ చీకటిరోజుల్లో భారత ప్రజలతరపున నిలబడిన ప్రజాస్వామిక సంస్థల్లో హైకోర్టులు పని చేశాయి. కరోనా సమయంలో వలస కార్మికుల విషయంలో హైకోర్టులు కొన్ని మంచి ఆదేశాలు జారీ చేశాయి. కానీ ప్రస్తుతం పౌర హక్కుల కేసుల్లో హైకోర్టులు అలా స్వతంత్రంగా వ్యవహరించడానికి వీలులేకపోవడంతో, వ్యక్తులు ఎవరైనా సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తోం ది. ఆవు పేడ, మూత్రం వల్ల ప్రయోజనాలని, మనుస్మృతిని ఆవాహన చేయడం, అధికసంఖ్యాకుల భాషనే మాట్లాడాలనడం వంటివన్నీ చూడాల్సి రావడం న్యాయమూర్తులకు ఇబ్బందికరంగా తయారయ్యాయి. వీటన్నిటినీ అధిగమించడానికి న్యాయవ్యవస్థే చివరి రక్షణ కోటని పాలనా వ్యవస్థ కూడా భావిస్తోంది. రాజ్యాంగం మార్చకుండా హిందూ రాష్ట్ర ఏర్పాటు అసాధ్యమని పాలనా వ్యవస్థ కూడా అర్థం చేసుకుంది. కేశవానంద భారతి కేసులో 13 మంది సభ్యులు గల ధర్మాసనం రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, చట్టబద్ధత, సమానత్వం, ఫెడరలిజం, న్యాయస్థానాల స్వయం ప్రతిపత్తిని మార్చలేం అని స్పష్టం చేసింది. భారత ఆర్థిక వ్యవస్థ వెలిగిపోతోందని మనం గర్వంగా చెప్పవచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద అర్థిక వ్యవస్థగా ఏర్పడవచ్చు. దీన్ని కాస్త లోతుగా పరిశీలించినట్టయితే భారత ఆర్థిక వ్యవస్థ చాలా కొద్దిమందికే వెలిగిపోతోందన్న విషయం స్పష్టమవుతుంది. ఆకలిని జయించి, ఆహార భద్రతను కల్పించిన 170 ప్రపంచ దేశాల జాబితాలో భారత దేశం 107వ స్థానంలో నిలిచింది. పరిసరాల పరిజ్ఞానంలో వాయు, నీటి కాలుష్యంలో భారత దేశం అట్టడుగున 180వ దేశంగా ఉండిపోయింది. మానవ అభివృద్ధిలో, జెండర్ తేడాలో, వివిధ రకాల పేదరికంలో భారత దేశం యధావిధిగా దారుణమైన స్థానంలో ఉంది. పొరుగున ఉన్న దేశాలతో పోల్చుకున్నా కూడా భారత దేశం అట్టడుగున ఉంది. ఒక చేదైన విషాదం ఏమిటంటే, శ్రామిక వర్గం, దిగువ మధ్యతరగతి వర్గం, అట్టడుగు వర్గం, వ్యవసాయ కూలీలు అసలు మనుగడ సాగించలేకపోతున్నారు. ఆదాయ అసమానతలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈ వర్గాల వారు విద్య, వైద్యం పైన కనీసంగానైనా వెచ్చించలేకపోతున్నారు.

# తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత

తెలుగువారికి తొలి జ్ఞానపీఠాన్ని అందించిన బహుముఖ ప్రజ్ఞులు కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ. విశ్వనాథ వారి ఏ రచన అయినా సరే భారతీయ ఆత్మను, జీవుని వేదనను ప్రతిబింబించేదే. ప్రతీ అక్షరంలోను అసాధారణ ఊహాశక్తిని, అద్భుత రచనాశైలిని నింపి పాఠకుల హృదయాలలోకి పరుగులెత్తించ గలిగిన శక్తి ఆయన సొంతం. తెలుగు సాహిత్య ప్రక్రియల్లో విశ్వనాథ వారు స్పృశించని ప్రక్రియ లేదు. తన రచనల ద్వారా కులాతీత, మతాతీత విధానాలను ఎండగట్టారు. ఆధునిక తెలుగు రచయితల్లో ఆయన పేరు లేకుండా తెలుగు సాహిత్య చరిత్ర గురించి వివరించడం అసాధ్యం. విశ్వనాథ 1895, సెప్టెంబరు 10న కృష్ణా జిల్లా నందమూరు గ్రామంలో జన్మించాడు. తండ్రి శోభనాద్రి, తల్లి పార్వతమ్మ. ఈయన భార్య వరలక్ష్మమ్మ. విద్యాభ్యాసము నందమూరు, ఇందుపల్లి, మరియు పెదపాడు గ్రామాల్లోను, పై చదువులు బందరు పట్టణంలోను సాగాయి. బందరు హైస్కూలులో తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి తెలుగు ఉపాధ్యాయునిగా లభించడం ఆయన అదృష్టం. బి.ఎ. తరువాత విశ్వనాథ బందరు హైస్కూలులోనే ఉపాధ్యాయునిగా చేరాడు. ఉద్యోగం చేస్తూనే మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి ఎమ్.ఎ. పట్టా సాధించాడు. తరువాతి కాలంలో ఈయన వివిధ కళాశాలల్లో అధ్యాపక పదవులు నిర్వహించాడు. బందరు నేషనల్ కాలేజి (1928), గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజి (ఏసీ కాలేజీ) (1938 వరకు), విజయవాడ లో ఎస్.ఆర్.ఆర్. సి.వి.ఆర్. కాలేజి (1938–1959), కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కాలేజి (1959) మొదలైన కళాశాలల్లో ఆయన పని చేసాడు. 1957 లో విశ్వనాథ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడుగానూ, 1958లో విధానమండలికి నామినేటెడ్ సభ్యుడుగానూ పని చేశాడు. మహాత్మా గాంధీ నడుపుతున్న సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనడం కోసం ఉద్యోగాన్ని వదులు కున్నాడు. 1916 లో "విశ్వేశ్వర శతకము" తో విశ్వనాథ రచనా ప్రస్థానము ప్రారంభ మైనది. అప్పటి జాతీయోద్యమ ప్రభావంతో ఆ సమయంలోనే "ఆంధ్ర పౌరుషము" రచించాడు. 1920 నాటికే తెలుగులో ప్రసిద్ధ కవిగా గుర్తింపు తెచ్చు కొన్నాడు. 1961 లో కరీంనగర్ ప్రభుత్వ కళాశాలలో ప్రాచార్యునిగా పదవీ విరమణ చేసిన తరువాత పూర్తి స్థాయిలో తన సమయాన్ని సాహితీ వ్యాసాంగానికే కేటాయించాడు. తరువాత విశ్వనాథ రచనా పరంపర పుంఖానుపుంఖాలుగా కొనసాగింది. 25 పైచిలుకు కావ్యాలు, 6 శతకాలు, 13 గేయ కావ్యాలు, 15 నాటకాలు, 88 నవలలు, 10 సంస్కృత నాటకాలు, 10 విమర్శన గ్రంథాలు, మరెన్నో వ్యాసాలు, ఉపన్యాసాలు... తెలుగుభాషకు విశ్వనాథ ఎనలేని సేవలు అందించాడు. ఆయన రచనలను కొన్ని ఇతర భాషలలోకి అనువదించారు. రేడియో కోసం నాటకాలు, ప్రసంగాలు రూపొందించాడు. విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సినవి... ఆంధ్ర పౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివి.



తెలుగు తనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి ఆయన మొదటి రచనల లోనివి. విశ్వనాథ రచనలలో ఆయన పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన, వ్యక్తిత్వం అద్భుతంగా కనిపిస్తుంటాయి. తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం (జ్ఞానపీఠ అవార్డు లభించినది) తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిందని అంటుండే వాడు. ఎందరో కవులు వ్రాసినా మళ్ళీ ఎందుకు వ్రాయాలంటే రోజూ తింటున్నామని అన్నం తినడం మానివేయడం లేదుగదా అన్నాడు.

వేయిపడగలు నవలను మాజీ ప్రధాన మంత్రి పి.వి.నరసింహారావు "సహస్రఫణ్" పేరుతో హిందీ లోకి అనువదించాడు. భారతీయ సంస్కృతి, ఆచారం, విశేషాలు, మధ్య తరగతి జీవన విధానాలు ఈ నవలలో విశేషంగా చూప బడ్డాయి. తమిళనాడులోని మదురై ప్రాంతం నేపథ్యంలో వచ్చిన నవల "ఏకవీర"ను పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూటి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చింది. ఆ సినిమాకు సి.నారాయణరెడ్డి మాటలు, పాటలు సమకూర్చాడు. విశ్వనాథ వ్యక్తిత్వం ప్రాచీన విధానాలకు, ఆచారాలకు కట్టుబడ్డది. భారతీయత మీద, తెలుగుదనం మీద అభిమానం కలిగింది. తన అభిప్రాయాలను, ఇష్టాయిష్టాలను నిక్కచ్చిగా తెలిపేవాడు. ఈ కారణంగా విశ్వనాథను వ్యతిరేకించిన వారు చాలామంది ఉన్నారు. ఛాందసుడు అనీ, "గతకాలమె మేలు వచ్చుకాలము కంటెన్" అనేవాడు అనీ (శ్రీశ్రీ విమర్శ) విమర్శించాడు. విశ్వనాథకు పాశ్చాత్య సాహిత్యం అంటే పడదని అనుకొంటారు. కాని ఆయన పాశ్చాత్య సాహిత్యం పట్ల గౌరవం కలిగి ఉండేవాడు. షేక్స్పియర్, మిల్టన్, షెల్లీ వంటి కవుల రచనలను ఆసాంతం పరిశీలించాడు. 1964లో ఆంధ్ర విశ్వ కళాపరిషత్ "కళాప్రపూర్ణ" తో సన్మానించింది. 1942లో గుడివాడ లో "గజారోహణం" సన్మానం జరిగింది. 1956 లో షష్ఠి పూర్తి వేడుకలు కూడా గుడివాడలో ఘనంగా జరిగాయి.

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం డి.లిట్ పట్టాతో సన్మానించింది. 1962 లో "విశ్వనాథ మధ్యాక్కఱలు" రచనకు కేంద్రసాహిత్య అకాడెమీ వారి బహుమతి లభించింది. 1970 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఆస్థాన కవి"గా గౌరవించింది. 1970 లో భారత ప్రభుత్వము "పద్మభూషణ పురస్కారం"తో గౌరవించింది. జ్ఞానపీఠ అవార్డు పొందిన తొలి రచయిత. కొన్ని రచనలను రేడియో నాటికలుగా మలిచారు. ఆయన రచనలను ఇతర భాషల్లో కూడా అనువదించారు. విశ్వనాథ చేపట్టని ప్రక్రియ కాని, ప్రయోగం కానీ లేదు. నవల, కథ , నాటిక, పాట, ఏదైనా తగిన పరిష్కారాన్ని అందించే విధంగా ఉండటం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన పద్య రచన అపూర్వం. సంస్కృత నాటకాల్లో గుప్త పాశుపతం, అమృత శర్మిష్ఠ తెలుగు నాటకాల్లో కనకరాజు, అనార్కలి ప్రసిద్ధమైనవి. ఆయన కొన్ని పత్రికలకు సంపాదకులుగా కూడా పని చేశాడు. కొంతకాలం ఆయన ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమికి ఉపాధ్యక్షుడుగా ఉన్నాడు. విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా ఆంధ్రపౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివి. తెలుగు తనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి ఆయన మొదటి రచనల లోనివి. విశ్వనాథ రచనలలో అతని పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి. ఆయన చేసిన "రామాయణ కల్పవృక్షము" అనే పుస్తక రచనకు గాను జ్ఞాన పీఠ అవార్డు అందు కున్నారు. కోల్‌కతా, ముంబయి ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు వంటి పట్టణాల్లో ఆయన పొందిన సత్కారాలు అపూర్వమైనవి. 1964లోఆంధ్ర విశ్వ కళా పరిషత్ విశ్వనాథను "కళా ప్రపూర్ణ" బిరుదుతో సత్కరించారు. భారత ప్రభుత్వం "పద్మభూషణ్" బిరుదుతో గౌరవించింది. ఇతర ప్రభావాలు, ప్రలోభాలు లేని విశ్వనాథ స్వాతంత్ర్య రచనా శైలిని స్పృశిస్తూ గురువు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి తన శిష్యుని గురించి ఇలా అన్నాడు..."నా మార్గమ్మును కాదు, వీని దరయన్ నా తాత ముత్తాతలందే మార్గమ్మును కాదుబీ మార్గమది యింకేదో యనంగా వలెన్ సామాన్యుందన రాదు వీని కవితా సమ్రాట్ వవుత మా హేతువై,యీ మచ్ఛిష్యుని దా వరించినది, నేనెంతే ముదంబందెదన్". కవిగా పండితునిగా, నవలా రచయితగా, నాటక కర్తగా, విమర్శకుడుగా, గాయకుడిగా రాణించిన విశ్వనాథ 1976 అక్టోబరు 18న తనువు చాలించారు. ఆ అద్భుత ప్రతిభాశాలి నడిచిన సాహితీసేవా మార్గంలో నేటి యువత చిత్తశుద్ధితో అడుగులు వేయాలని ఆశిద్దాం. సూర్యుని కాంతి, చంద్రుని వెన్నెల, కృష్ణమ్మ పరవళ్ళు, గోదారి చల్లదనం ఉన్నంతవరకు తెలుగు సాహిత్య అభిమానుల గుండెల్లో విశ్వనాథ మరియు ఆయన రచనలు చిరస్మరణీయం.

# నిబద్ధతకు ప్రతిరూపం

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, విలువలు, నిబద్ధతతో కూడిన జర్నలిజానికి మారుపేరుగా నిలిచిన పాత్రికేయులు, సంపాదకులు చక్రవర్తుల రాఘవాచారి. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు చేశారు. రాఘవాచారి స్వస్థలం వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతాపురం. 1939 సెప్టెంబరు 10న ఆయన జన్మించారు. నిబద్ధతత, విలువలతో కూడిన జర్నలిజానికి మారుపేరుగా నిలిచారు. తెలుగు పబ్లిక్ రచయితల్లో నిరుప మానమైన మేధావి చక్రవర్తుల రాఘవాచారి, తెలుగు, ఇంగ్లీష్ సంస్కృత భాషల్లో పండితుడు. పాత్రికేయుడు, సీనియర్ జర్నలిస్ట్. 1972 నుండి 2005 వరకు విశాలాంధ్రలో సంపాదకుడిగా పనిచేశాడు. ఆయన మూర్తీభవించిన నిజాయితీపరుడు. ఆయన వృత్తిలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. సాంప్రదాయక బ్రాహ్మణ కుటుంబంలో జన్మిం చారు. అయిదో ఏటి నుంచి ప్రబంధాలు, ప్రాచీన కావ్యాలు రామాయణ మహాభారతాలు చదివారు. ఆయనకు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ నేర్పడానికి ముగ్గురు ఉపాధ్యాయులను నియ మించారు. సంస్కృతం నేర్చు కోవడానికి ఆయనను ఆంధ్ర ప్రాంతంలోని పొన్నూరు పంపించారు. వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతా పురం గ్రామంలో జన్మించిన రాఘవాచారి సికింద్రాబాద్ సమీపంలోని లాలాగూడ రైల్వే పాఠశాలలో 11వ ఏట అయిదో తరగతిలో చేరారు. 1953 నుంచి విశాలాంధ్ర చదవడం ప్రారంభించాడు. నిజాం కళాశాలలో పి.యు.సి.లో చేరి, ఉస్మానియా విశ్వవిద్యాలయం 6వ ర్యాంకు సాధించాడు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీలో చేరారు. కానీ ఇంజనీరింగు రెండో సంవత్సరంలోకి వచ్చేటప్పటికి ఆయనకు చదువు మీద ఆసక్తి తగ్గింది. వరంగల్ వెళ్లి బీఎస్సీలో చేరారు. కమ్యూనిస్టు పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో చేరారు. కళాశాల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసి అద్భుతమైన మెజారిటీతో గెలిచారు. పట్టభద్రుడైన తరువాత హైదరాబాద్ వచ్చి న్యాయశాస్త్రం చదివారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రతినిధిగా లా కళా శాల విద్యార్థి సంఘం అధ్యక్ష స్థానానికి పోటీ చేశారు. అప్పుడు విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. ఇంగ్లిష్ చదువుతున్న ఎస్. జైపాల్ రెడ్డి వంటి వారు తీవ్రమైన వ్యతిరేక ప్రచారం చేసినా రాఘవాచారి అఖండ విజయం సాధించారు. న్యాయ శాస్త్రంలో పట్ట భద్రుడైన తరువాత ఎల్.ఎల్.ఎం. చేశారు. 1969–71 మధ్య ఆయన ఢిల్లీ నుంచి వెలువడే వామపక్ష అనుకూల ఇంగ్లీష్ పత్రిక విలేకరిగా పని చేశారు. 1971లో ఆయన విజయవాడ వెళ్లి విశాలాంధ్రలో చేరారు. కొద్ది కాలానికే ఆ పత్రికకు సంపాదకుల య్యారు. 28 ఏళ్ల సుదీర్ఘ కాలం విశాలాంధ్ర సంపాదకులుగా ఉన్నారు. ఆయన సంపాద కీయాలు సూటిగా, స్పష్టంగా ఉండేవి. స్పష్టత, సంక్షిప్తత ఆయన శైలి. 'తెలుగు పత్రిక పరిణామం – ప్రయోగాలు – ప్రయోజనం' అన్న వ్యాసంలో తెలుగు పత్రికా రంగంలో వాడే భాషా ప్రామాణీకరణ జరగలేదని విచారం వ్యక్తం చేశారు. విజయ వాడ, ఇతర ప్రాంతాలలోనూ ఉపన్యాసకుడిగా ఆయనను ఆహ్వానించే వారు. ఆయన మాటల్లో అడుగడుగునా వ్యంగ్యం తొణికిస లాడేది. ఆయన గొప్పవాడిగా కనిపించే ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. మేధావిగా ఆయనకు ఎంత గుర్తింపు ఉన్నా ఎనిమిది పదుల వయసు నిండినాకా, ఆయనతో మాట్లాడిన వారు ఎవరైనా ఆయన జ్ఞాన విస్తృతి చూసి ముచ్చట పడేవారు. నిబద్ధత కలిగి, విలువలకు జీవితాంతం కట్టుబడిన కమ్యూనిస్టుగా విజ్ఞానఖనిగా రాఘవాచారి పేరు గాంచారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమానికి ఆయన అందించిన సేవలు ఎనలేనివి. 30 ఏళ్ల పాటు విశాలాంధ్ర సంపాదకులుగా బాధ్యతలు నిర్వర్తించిన రాఘవాచారి. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా, సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ సభ్యులుగా సేవలందించారు. 1972లో విశాలాంధ్ర ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాఘవాచారి 2005 వరకు కొనసాగారు. రాఘవాచారి, హైదరాబాదులోని ఒక హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ 2019, అక్టోబరు 28వ తేది తెల్లవారుజామున మరణించాడు. తెలుగు పత్రికా రంగానికి ఆయన చేసిన సేవను తెలుగు ప్రజలు ఎప్పుడూ గుర్తించుకునే, ఉదాత్తమైన వ్యక్తిత్వం ఉన్న రాఘవాచారి నిస్సందేహంగా మేధావి అయన.

# సినీ సంగీత 'చక్రవర్తి'

తెలుగు చలన చిత్ర రంగంలో విడదీయరాని బంధం అనుబంధం కలిగి ఉన్న బహుముఖ ప్రజ్ఞాశాలి సంగీత దర్శకులు చక్రవర్తి. 950కి పైగా చలన చిత్రాలకు సంగీతాన్ని అందించిన చక్రవర్తి తెలుగు చలన చిత్ర రంగములో ప్రముఖ స్వరకర్తగా, 1971 నుంచి 1989 వరకు రంగములో మకుటంలేని మహారాజుగా వెలిగారు. చక్రవర్తి గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, పొన్నెకల్లులో 1936 సెప్టెంబరు 8వ తేదీన జన్మించిన చక్రవర్తి అసలు పేరు కొమ్మినేని అప్పారావు. ఆయన తల్లిదండ్రులు సంగీత జ్ఞాన సంపన్నులు. అలా ఆయనకు సంగీతంపై ఆసక్తికి నేపథ్యం ఉంది. కుమారుని ఉత్సాహంచూసి తండ్రి గుంటూరులో ఉన్న మహావాది వెంకటప్పయ్య శాస్త్రి దగ్గర సంగీతం నేర్పించారు. ఒక పక్క చదువు, మరో పక్క సంగీతా భ్యాసం నిరాటంకం గానే సాగాయి. అయన ఉత్సాహం దాచుకోలేక వినోద్ ఆర్కెస్ట్రా అనే బృందాన్ని ఏర్పాటు చేసి పాటలు, పద్యాలు పాడుతూ ప్రదర్శనలు ఇచ్చేవారు. విజయవాడ ఆల్ ఇండియా రేడియోలో 1954–58ల మధ్య కె.అప్పారావు కంఠం పాటలతో ప్రతిధ్వనించేది. నాటి శ్రోతలకి అతని కంఠం బాగా సుపరిచితమే. అప్పారావు మద్రాసు వచ్చి హెచ్.ఎమ్.వి. వారికి గ్రామఫోను పాటలు పాడటం ప్రారంభించారు. ఒక రికార్డింగులో సంగీత దర్శకులు రాజన్, నాగేంద్రలు అవకాశం ఇప్పించి పాడించారు. బి.విఠలాచార్య ఆపారావుతో తన సినిమా జయ విజయ (1959)లో ఆడాలి ... పెళ్ళాడాలి అనే పాటను పాడించారు. ఆ పాటను చిత్రంలో హాస్యనటుడు బాలకృష్ణ పాడతాడు.

**ఇదే అప్పారావు సినిమాలలో పాడిన మొదటి పాట.**

గాయకుడిగా కెరీర్ ప్రారంభించారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. డబ్బింగ్ ఆర్టిస్టుగానూ 500 చిత్రాలకు గాత్రం అందించారు. నటుడిగా తేనెటీగ, రాజా తదితర చిత్రాల్లో కనిపించారు. డైలీ సీరియల్స్‌లోనూ ఉదాత్తమైన పాత్రలు పోషించారు. కొన్ని చిత్రాలకు పాటలూ రాశారు. ఫలోమా అనే మలయాళ చిత్రం హిందీ డబ్బింగుకి వచ్చింది, దానికి అప్పారావుని సంగీత దర్శకునిగా తీసుకున్నారు. టైటిల్స్‌లో అన్నీ హిందీ పేర్లే ఉన్నాయి, వాటి మధ్య అప్పారావు అనే తెలుగు పేరు ఎందుకని సినిమావారు అతనుకు చెప్పి "చక్రవర్తి"గా వేశారు. అలా చక్రవర్తి అయి పోయారు. ఆ కాలంలో అనువాద చిత్రాలు ఎక్కువగా ఉండేవి, అందులో అప్పారావుకి అవాకాశాలు వచ్చాయి. నాటకాలలో అనుభవం ఉండడం చేత ఆయన సంభాషణలను బాగా చెప్ప గలిగారు. ఇలా అప్పారావు పాటలు పాడడంతో పాటు అనువాద చిత్రాలలో పాత్రలకు గాత్రం అందించటం మొదలు పెట్టారు. కంఠం, చెప్పే విధానం బాగా ఉండడంతో హీరో పాత్రలకు గొంతు దానం చేసే స్థాయికి ఎదిగారు. అలా జయ శంకర్, ఎం.జి.రామచంద్రన్, జెమిని గణేశన్ లకు గాత్రం అందించారు. హాస్యనటులైన నగేష్, కులదైవం రాజగోపాల్ లకూ డబ్బింగ్ చెప్పారు. ముఖ్యంగా నగేష్ కు బాగా డబ్బింగు చెప్పేవారు. అప్పారావు సినిమాలలో 200లకు పైగా పాటలు పాడారు. కొన్ని కలిసి పాడినవి ఐతే, కొన్ని యుగళ గీతాలు.

పరమానందయ్య శిష్యుల కథ (1966)లో ఘంటసాలతో "పరమగురుడు చెప్పిన వాడు పెద్దమనిషి కాదురా" అనే పాటను పాడారు. బంగారు సంకెళ్ళు (1968)లో రాజబాబుకి "తొలగండెహే" అనే తాగుడు పాటని పాడారు. నిలువు దోపిడి (1968)లో ఎన్.టి.రామారావుకు ఒక పద్యం చదివినప్పుడు, నాగార్జున పద్యాలు, శ్లోకాలు చదివినప్పుడు అందరూ మెచ్చుకున్నారు. దర్శకుడు సి.ఎస్.రావు దగ్గర సహాయ దర్శకుడిగా చేరి నిలువు దోపిడి, మళ్ళీపెళ్ళి, కంచుకోట, పెత్తందార్లు సినిమాలకు పని చేశారు. అయితే తమకు ఇష్టమైన సంగీతాన్ని విడిచి పెట్టక పాటలూ పాడేవారు. శారద చిత్రంతో సినీ రంగంలో స్థిరపడ్డారు.

# చంద్రబాబు అరెస్ట్ ఒక పిరికి చర్య...

మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

**అనంతపురం సెప్టెంబర్ 9 జన సూర్య శ్రీ :** చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్టు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. . 45 సంవత్సరాల రాజకీయ జీవితం, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం, ప్రపంచ దేశాల అగ్రనేతలతో, ఆర్థికవేత్తలతో మన్ననలు పొందిన మచ్చలేని మహానాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. .

కేవలం రాజకీయ కక్ష సాధింపు తోనే చంద్రబాబు ను అరెస్టు చేయడం జరిగిందని,ఈ విషయం పైన ప్రతి తెలుగుజాతి పౌరుడు రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. దేశంలోనే హై సెక్యూరిటీ ఉన్న ప్రముఖుల్లో ఒక్కరైన చంద్రబాబు ను అరెస్టు చేయడానికి తెల్లవారుజామున సమయాల్లో వెళ్లడం బాధాకరం. చంద్రబాబు రక్షణకు ఆటంకం కలిగించడమే కాకుండా ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు అని ప్రశ్నిస్తే డొంక తిరుగుడు సమాధానాలు చెబుతూ కనీసం ఎఫ్ ఐ ఆర్ లో చంద్రబాబునాయుడు పేరు కూడా ప్రస్తావించకుండా అరెస్ట్ చేయడం చూస్తుంటే కేవలం వైసిపి కక్ష సాధింపు చర్యలకు ఊతమిస్తున్నట్టు ఉంది. ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న పరిస్థితులలో ప్రజలు అందరూ చంద్రబాబు నాయుడు ను కోరుకుంటున్నారని, ప్రజల లో ఆయనకు ఉన్న అదరాభిమానాలు చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి ఒక పిరికి వ్యక్తి ప్రవర్తన, ఆలోచనతో లండన్ లో ఉండి ఆదేశాలిస్తే ప్రజల డబ్బుతో జీతం తీసుకుంటూ జగన్మోహన్ రెడ్డికి ప్రయోజనం చేకూరుస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి ఆచరించడం దుర్మార్గమైన చర్య గా అభివర్ణించారు. తండ్రి అండదండలతో లక్ష కోట్లు దోచిన దొంగ, ఆర్థిక ఉగ్రవాది 16 నెలలు జైలు జీవితం గడిపిన వ్యక్తి ఉద్దేశ పూర్వకంగా చంద్రబాబు మీద కక్ష సాదింపు చర్యలు తీసుకోవడం బాధాకరం. తప్పకుండా ఇటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తాడేపల్లి నుంచి ఇడుపులపాయకు ప్రజలు సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తెలిపారు .



# మాజీ సీఎం చంద్రబాబు అరెస్టుపై మదనపల్లిలో ధర్నా,రాస్తారోకో

టిడిపి ముఖ్య నాయకులను ఇంటికే పరిమితం చేసిన పోలీసులు..

శాంతి భద్రతలను పర్యవేక్షించిన డిఎస్పి కేశప్ప, సిఐలు...





**మదనపల్లి జనసూర్య శ్రీ :** మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుపై మదనపల్లిలో ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం వేకువ జామున నంద్యాలలో నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్టు చేసిన విషయాన్ని తెలుసుకున్న తెలుగు తమ్ముళ్లు ధర్నా, రాస్తారోకోకు సిద్ధమయ్యారు. ముందుగా ఎవరైతే ధర్నా ,రాస్తారోకో చేసేందుకు వస్తారో అలాంటి టిడిపి ముఖ్య నాయకులను ఇంటికే పరిమితం చేసేలా హౌస్ అరెస్టులు చేశారు. అంగళ్లు కేసుకు సంబంధించి మాజీ ఎమ్మెల్యేలు దోమ్మలపాటి రమేష్, షాజహాన్ భాష, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు పరారీలో ఉన్నారు. టిడిపి మైనార్టీ సెల్ నాయకులు, మాజీ సర్పంచ్ పటాన్ ఖాదర్ ఖాన్ ,సర్పంచ్ ప్రభాకర్ సబ్ జైల్లో ఉన్నారు.దీంతో ద్వితీయ శ్రేణి నాయకులు పైన పోలీసులు కన్నేశారు. ముఖ్య నాయకుల నివాస గృహాలను గుర్తించి వారి నివాసాల వద్దనే ఉండేలా పోలీసులను పంపి హౌస్ అరెస్టులు చేశారు. మాజీ ఎమ్మెల్యే రాటకొండ శోభ, రాటకొండ బాబురెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మార్పురి సుధాకర్ నాయుడు, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్ ఏ. మస్తాన్, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, పట్టణ టిడిపి అధ్యక్షులు జోలపాలెం భవాని ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ, టిడిపి రాష్ట్ర నాయకులు మోడం సిద్ధప్ప లను హౌస్ అరెస్టు చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ జోలపాలెం భవాని ప్రసాద్, దోమ్మలపాటి చాణక్య తేజ,యశస్వి రాజ్, ఎస్ఎమ్ రఫీ,టిడిపి రూరల్ మండలం అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, శ్రీరామ విద్యాసాగర్,మేకల రెడ్డి శేఖర్, సోమశేఖర్ లు ధర్నా, రాస్తారోకో చేశారు. వీరిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తీసుకెళ్లారు. చంద్రబాబు నాయుడు అరెస్టును దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ బస్సులను తిప్పనీయకుండా బస్టాండ్ కే పరిమితం చేశారు. ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురియ్యారు. డిఎస్పి కేశప్ప, సిఐలు మహబూబ్ బాషా, సత్యనారాయణ, శివంజినేయులు, ఎస్సై హరిహర ప్రసాద్ లు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమ్మనపల్లి సర్కిల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధముకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానంతో అక్కడ ఉన్న తెలుగు యువత నాయకులు ముద్దుకృష్ణమనాయుడును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు డౌన్ డౌన్ అంటూ ముద్దుకృష్ణమ నాయుడు నినాదాలు చేశారు. మదనపల్లి వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసిన టిడిపి నాయకులను ఉంచారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. తరువాత సొంత పూచికత్తుపై అరెస్టు అయిన వారిని పోలీసులు విడిచిపెట్టారు.

# తిరుపతి లో కాన్సర్ హాస్పిటల్.

నామమాత్రపు ఫీజులు.

టాటా ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు.




**తిరుపతి, సెప్టెంబర్ 9, (జన సూర్య శ్రీ ప్రతినిధి):-** టాటా ట్రస్ట్ వారు టిటిడి సహకారంతో శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ పేరిట క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నారు.ఇది లాభాపేక్ష లేని సంస్థ. సేవలకు నామమాత్రంగాఫీజులు వసూలు చేస్తారు. ప్రస్తుతం కీమోథెరపీ, పాలియేటివ్ సేవలు ప్రారంభించబడ్డాయి. సోమవారం నుండి శనివారం వరకుఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు పనిచేస్తాయి. అన్ని వర్గాల ప్రజలు క్యాన్సర్ ఆసుపత్రి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. తిరుపతి లో అలిపిరి జూ పార్క్ బైపాస్ రోడ్ లో క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది. క్యాన్సర్ ఆసుపత్రికి సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ 18001036123. నామమాత్రపు ఫీజులతో క్యాన్సర్ ఆసుపత్రి నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

# కొండాపురంలో టిడిపి నేతల నిరసన



**కొండాపురం సెప్టెంబర్ 9 ( జన సూర్య శ్రీ ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నల్ల కండువాలు ధరించి ప్లకార్డులతో రాష్ట్ర కార్యదర్శి రమణా రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లు , మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కలిసి చంద్రబాబు నాయుడు కు మద్దతుగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నాగేశ్వర్ రెడ్డి, కొండు రామ సుబ్బారెడ్డి, సీఎం సురేష్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, సీఎం ఇందిరమ్మ, పద్మజ, గిరీష్, నరసింహారెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టుకు లేపాక్షి లో నిరసన.

నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేసిన పోలీసులు.

టిడిపి నాయకులను పోలీస్ స్టేషన్కు తరలింపు.

ఎస్సై ఆధ్వర్యంలో మండలంలో పోలీసు బందోబస్తు.



**లేపాక్షి ,సెప్టెంబర్ 9,( జన సూర్య శ్రీ):-** మండల కేంద్రమైన లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్సై మునీర్ అహ్మద్ సిబ్బందితో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను నిరసన కార్యక్రమం చేయకుండా అడ్డుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ జయప్ప తో పాటు రామాంజినమ్మ ,ఈడిగ రమేష్, ఎన్బికె మూర్తి, రవి తదితరులను ఉదయం 6 గంటల లోపే పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా తెలుగుదేశం నాయకులు మారుతి ప్రసాద్ ,ఆవుల రెడ్డి, నాగలింగారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, తదితరులను కంచి సముద్రం సమీపంలో అడ్డుకొని వారిని కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కొండూరు క్రాస్ లో కొండూరు సర్పంచ్ సిద్ధార్థ్, సదాశివరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, నరసింహారెడ్డి ,డైరీ శ్రీరామప్ప , గంగిరెడ్డి, ఎంపీటీసీ గంగాధర్ తదితరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అదే సమయంలో లేపాక్షి లో ఎన్టీఆర్ విగ్రహ సమీపంలోకి వచ్చిన పలువురిని ఎస్ఐ మునీర్ అహమ్మద్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపేందుకువైకాపా ప్రభుత్వ పాలనలో స్వతంత్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వారిని సొంత పూచికత్తు పై విడుదల చేశారు.

# ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ లో 144 సెక్షన్



**జనసూర్య శ్రీ ఉయ్యూరు సెప్టెంబర్ 09 :**ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ పరిధిలోని ఏడు మండలాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నదని ప్రజలు సహకరించాలని ఉయ్యూరు డివిజన్ ఆర్డిఓ ఎన్. విజయ్ కుమార్ తెలియజేశారు . మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు కావడంతో జరుగుతున్న నిరసనల నిమిత్తం పోలీస్ శాఖ వారి సూచనల మేరకు 144 సెక్షన్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగినదని తెలిపారు . పోలీస్ మరియు ఇతర శాఖల అధికారుల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు . 9 నుండి 15 వ తేదీ వరకు 144 సెక్షన్ కొనసాగుతుందని ఉయ్యూరు ఆర్డీవో విజయకుమార్ శనివారము ప్రకటనలో తెలియజేశారు.

# పెడపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో ధర్నా




**పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 9, (జనసూర్య శ్రీ) :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ పర్యటనలో భాగంగా ఆయనను నంద్యాలలో అక్రమ అరెస్టు చేయగా దానికి నిరసనగా టిడిపి శ్రేణులు శనివారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో రాస్తారోకో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్మవరం- గోరంట్ల ప్రధాన రహదారిలో పెడపల్లి బస్టాండ్ ఆవరణంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ శ్రీరామ నాయక్, బొమ్మయ్య మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి, కొట్లపల్లి రామయ్య గువ్వలగుట్టపల్లి ఆదినారాయణ, సతీష్, బాలు నాయక్, ఫక్రుద్దీన్ ,తదితరులు పెడపల్లి కూడలిలో గంటపాటు రాస్తారోకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన రాకపోకులకు అంతరాయం ఏర్పడింది. అనంతరం పుట్టపర్తి రూరల్ ఎస్సై దాదా పీర్ ఆధ్వర్యంలో వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# తెలుగుదేశం పార్టీ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా




**తనకల్లు సెప్టెంబర్ 9 జన సూర్య శ్రీ :** సత్య సాయి జిల్లా తనకల్లులో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులను ధర్నా చేపట్టారు స్థానిక టిడిపి నాయకులన తనకల్లు పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాంభూపాల్ యాదవ్, పోలీస్ సిబ్బంది అరెస్టు చేశారు ఎక్కడ అల్లర్లు సృష్టించకుండా గొడవలు జరగకుండా అరెస్టు చేయడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు. తెలుగుదేశం మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి బీసీ సెల్ సోంపాలెం నాగభూషణం మహబూబ్ బాషా జేబీవుల చిన్నప్ప షాకీర్ తెలుగుదేశం కార్యకర్తలనుఅరెస్టు చేయడం జరిగింది

# వివాహా కార్యక్రమం నందు పాల్గొన్న పూల శ్రీనివాస రెడ్డి



**తనకల్లు/ కదిరి సెప్టెంబర్ 9 జన సూర్య శ్రీ :** కదిరి లో శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మంటపం నందు ముత్యాల చెరువు కు చెందిన వాసుదేవ రెడ్డి కుమారుడు జ్ఞానవర్ధన్ రెడ్డి వివాహ కార్యక్రమం నందు , వైయస్సార్ సీఈసీ సభ్యుడు పూల.శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైసిపి ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే



**గుంతకల్లు. సెప్టెంబర్ 9 (జన సూర్య శ్రీ) :** గుంతకల్ వైసీపీ ఎమ్మెల్యే వెంకట్రామరెడ్డి కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టింది టిడిపినే నని గుర్తుపెట్టుకోవాలని గుంతకల్ నియోజకవర్గ ఇంచార్జ్ టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ అన్నారు. శనివారం టిడిపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని గుంతకల్ ఎమ్మెల్యే వైవిఆర్ కు సూచించారు .ఈ కార్యక్రమంలో కేశప్ప. ఆమ్లెట్లు.మస్తాన్.యాద వ్,హనుమంత ు,బిఎస్.కృష్ణారెడ్డి,రాయల్ వెంకటేష్. ప్రజలు.తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు 50,000 విరాళం ప్రకటన



**తనకల్లు సెప్టెంబర్ 9 జన సూర్య శ్రీ :** శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలం పాలెం సుధాకర్ 20,000 రూపాయలు ఇచ్చారు.మిగిలిన మొత్తం బి.నారాయణప్ప ఖాతాలో వేస్తామని తెలిపారు..అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు మరియు వ్యవస్థాపకులు బొడ్డుగొల్ల నారాయణప్ప(యక్స్ పంచాయతీ బోర్డు సభ్యుడు), కమిటీ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, కె.గంగాధర కె.రామంజులు(కలాకారుడు),శంకర్,నాగరాజు,సూరి,వివిధ దళిత సంఘాల నాయకులు సంగాలు,వివిధపార్టీ ల తరుపున పాలెం సుధాకర్ కు ప్రత్యేక దాన్యవాదాలు తెలిపారు.

## బాబు అరెస్టుతో ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు

4 టౌన్ పోలీసుల అదుపులో లక్ష్మీపతి, జెఎల్ మురళి..

రాయల్ మురళి

డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు



**అనంతపురం సెప్టెంబర్ 9 జనసూర్య శ్రీ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో అనంతపురం నగరంలోని పలువురు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు... సీనియర్ నాయకులు కూరగాయలక్షపతి, జెఎల్ మురళి,..రాయల్ మురళి, బుగ్గయ్య చౌదరి, లతోపాటు లక్ష్మీ నరసింహ, మార్కెట్ శ్రీధర్, దేరంగుల వెంకటాద్రి , అనిల్, సునీల్ లను అరెస్టు చేసి 4 టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు... ప్రముఖ సినీ రచయిత ఘటక చలం అదుపులోకి తీసుకున్న వారిని పరామర్శించారు... ముందస్తు చర్యల్లో భాగంగా ఆర్టీసీ బస్సులను యాజమాన్యం డిపోలకే పరిమితం చేసింది

## బాబు అరెస్టుకు మూల్యం చెల్లించుకోక తప్పదు

- ఎఫ్ఐఆర్ లో కనీసం పేరు లేకుండా అరెస్టు చేయడం దారుణం
- తాడేపల్లి ఆదేశాలతోనే తెదేపా శ్రేణుల అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు

తీవ్రంగా ఖండించిన తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్



**, పుట్టపర్తి సెప్టెంబర్9 జన సూర్య శ్రీ:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ ముమ్మాటికి అప్రజాస్వామికమని హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ తీవ్రంగా దుయ్యబట్టారు. రాబోయే రోజుల్లో దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఎఫ్ ఐ ఆర్ లో కనీసం పేరు లేకుండా ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పకుండా పోలీసులు చంద్రబాబు నుఅరెస్ట్ చేయడం అత్యంత దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులే కాకుండా రాష్ట్ర ప్రజలు కూడా చంద్రబాబు నాయుడు అరెస్టుపై ఆందోళన చెందుతున్నారని కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసమే అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. తాడేపల్లి కొంప నుంచి వచ్చిన ఆదేశాలతోనే రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులను అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేస్తున్నారని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ప్రజా తిరుగుబాటు రానుందని తెలిపారు.

## కొలను భారతి క్షేత్ర అభివృద్ధి పై ఇంత నిర్లక్ష్యమా....

శివ యోగేంద్ర సరస్వతి స్వామి

సంవత్సరాలు గడుస్తున్నా ఆలయ పనుల పురోగతి లేదు

ఆలయ అభివృద్ధిపై దేవాదాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం



**కొత్తపల్లి సెప్టెంబర్ 9 (జన సూర్య శ్రీ ) :** రాష్ట్రంలో ఏకైక సరస్వతి దేవాలయం కొలనుభారతి ఆలయం. కొలను భారతి క్షేత్ర అభివృద్ధిపై ఇంత నిర్లక్ష్యమా? సంవత్సరాలు గడుస్తున్నా ఆలయ నిర్మాణ పనుల్లో పురోగతి లేదని కాకనురు శ్రీ శారద పీఠం పీఠాధిపతులు శ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వామి అన్నారు. శనివారం కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలనుభారతి క్షేత్రాన్ని సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి సరస్వతి దేవి ఆలయంలో పలు విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ పరిసర ప్రాంగణంలో ఉన్న సప్త శివాలయాలను తిలకించి విశేష పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకైక సరస్వతి దేవాలయం ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. అయితే గత కొన్ని సంవత్సరాల నుంచి కొలను భారతి క్షేత్ర అభివృద్ధి ముందుకు సాగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా ఉందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి కొలను భారతి అమ్మవారి దర్శనం కోసం వస్తున్న భక్తులకు సరైన సౌకర్యాలు లేవన్నారు. సంవత్సరాలు గడిచిన ఆలయ నిర్మాణ పనుల్లో ఎటువంటి పురోగతి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనుల విషయంపై ఉన్నతాధికారులకు దేవాదాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్ళడం జరుగుతుందని తెలియజేశారు.

## బొర్రా తెదేపా నాయకులు హౌస్ అరెస్ట్.



**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 09 (జన సూర్య శ్రీ)** తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నిమిత్తం, బొర్రా పర్యటక కేంద్రంలో అల్లర్లు, రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తారనే ముందస్తు సమాచారంతో అనంతగిరి మండలంలో గల బొర్రా తెదేపా నాయకులు సర్పంచ్ జన్ని అప్పారావు,మండల ఉపాధ్యక్షులు తడబరికి ఆనంద్ లను శనివారం స్థానిక పోలీసు బృందం మఫ్టీలో వచ్చి హౌస్ అరెస్టు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగానికి, చట్టానికి విరుద్ధంగా లోబడి మా నాయకుడిని తప్పుడు కేసులో పెట్టి మానసికంగా చిత్రహింసలు చేయడం సరికాదని. దీన్ని ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగ్గ గుణపాఠాన్ని చెప్పాలని డిమాండ్ చేశారు.

## న్యాయానికే సంకెళ్లు

చంద్రబాబు అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే డివై దాస్ .



**జనసూర్య శ్రీ పామర్రు సెప్టెంబర్ 09:** మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయ వేత్త నారా చంద్రబాబు నాయుడు అరెస్టు తీరు న్యాయానికే సంకెళ్లు అన్న రీతిగా ఉందని పామర్రు మాజీ శాసనసభ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త డివైదాస్ పేర్కొన్నారు. నంద్యాలలో జరిగిన చంద్రబాబు అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కనీస నేరారోపణ తెలియపరచకుండా ఓ మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం సహేతుకం కాదన్నారు .14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చేసి తెలుగు ప్రజలకు సుపరిపాలన అందించిన చంద్రబాబు పట్ల పోలీసుల తీరు సక్రమంగా లేదన్నారు .శుక్ర, శనివారాల్లాంటి సెలవు దినాల్లో అరెస్టులు వద్దని ఉన్నత న్యాయస్థానాలు చెబుతున్నా అందుకు భిన్నంగా చంద్రబాబును అరెస్టు చేయడం న్యాయానికి సంకేళ్ళేనని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జరిగిన ఈ అరెస్టును ప్రజాస్వామ్యవాదులు, మేధావులు తోపాటు ప్రజలంతా ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ హితవుకు ఇలాంటి చర్యలు మంచిది కాదననే సత్యాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పోలీసులు గుర్తించాలన్నారు.

# జగన్ పాలకుడు కాదు కక్షదారుడు.

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు దుర్మార్గం.

జగన్ సీఎం అయ్యాక అన్నం తినటం మానేసి కోర్టుల చేత చివాట్లు తింటున్నారు.

నందమూరి బాలకృష్ణ.



**లేపాక్షి , సెప్టెంబర్ 9 (జనసూర్య శ్రీ):-** ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి ప్రతిపక్షనేతలపై కక్షసాధింపులకు పాల్పడే ముఖ్యమంత్రి మన రాష్ట్రాన్ని పాలించడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్య మని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను 16 నెలలు జైల్లో ఉన్నాను, చంద్రబాబు నాయుడుని 16 నిమిషాలైన జైల్లో పెట్టాలన్నదే తన జీవిత లక్ష్యమన్నట్టు జగన్ కక్షసాధిస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడిని ఏ చట్టం ప్రకారం అరెస్ట్ చేశారు? స్కిల్ డెవలప్ మెంట్ పెద్ద కుంభకోణమని ప్రచారం తప్ప ఇందులో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొన్నారు. ఇది కావాలని రాజకీయ కక్షతో చేస్తున్న కుట్ర అని ఆందోళన వ్యక్తం చేశారు. 19.12.2021 లో ఎఫ్ ఐఆర్ నమోదైంది, నిజంగా అవినీతి జరిగి ఉంటే ఇంతవరకు ఎందుకు చార్జ్ షీటు చేయలేదు? డిజైన్ టెక్ సంస్థ అకౌంట్ లు ఫ్రీజ్ చేసి నిధులు స్తంభింబచేసినపుడు కోర్టు మీకు చివాట్లు పెట్టి ఆ డబ్బు నేరానికి సంబందించింది కాదని ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవం కాదా? 2.13 లక్షల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి 72 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని, దీనిని కుంభకోణం అని ఏ విధంగా అంటారని స్వయంగా హై కోర్టు చెప్పలేదా? మళ్లీ తప్పుల మీద తప్పుల చేసి కోర్టుల చేత ఎందుకు తిట్లు తింటారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అన్నం తినటం మానేసి కోర్టుల చేత చివాట్లు తింటున్నారని ఎద్దేవా చేశారు. ఎలాంటి అవినీతి లేని కేసులో రాజకీయ కుట్రతోనే చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేశారు? ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదు, దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు .ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై సవాల్ విసిరారు.

## 100,పడకల, ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించిన,ఎమ్మెల్యేవై. వి ఆర్, ఎంపీ రంగయ్య

**గుంతకల్లు సెప్టెంబర్ 9 ( జనసూర్య శ్రీ) :** గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 14 కోట్లు రూపాయల వ్యయంతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి భవనాన్ని , గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వై.వెంకటరామరెడ్డి ,అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య లు శనివారం ప్రారంభించారు. అనంతరం వీరు మాట్లాడుతూ గుంతకల్లు.నడిబొడ్డున ఆనాడు వేలకోట్ల విలువ చేసే స్థలం హ%శీ%పయ్య బాబు ఏరియాప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించారని ,ఆయన మరణించి 100 సంవత్సరాలు పూర్తయినా ఆయన పేరు చిరస్థాయిగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసు కు దాదాపుగా 25 సంవత్సరాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి లేని అన్ని సౌకర్యాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో గుంతకల్లుఎమ్మెల్యే గా నా బాధ్యత నిర్వహించానని వెంకటరామిరెడ్డితెలిపారు. అలాగే బ్లడ్ బ్యాంకు కూడా ఏర్పాటు చేశారని, ఎలాంటిఅనారోగ్యం తోబాధపడుతున్న వారికైనా వైద్యం అందించే విధంగా ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్, భవాని ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు నైరుతి రెడ్డి ,మైమున్ ,అనంతపురం ,డిసిహెచ్.,గుంతకల్లు.ఏరియా హాస్పిటల్ ,సూపర్డెంట్.హరిప్రసాద్.వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మూల్యం చెల్లించుకోక తప్పదు

మాజీ ఎమ్మెల్యే ఈరన్న

- చంద్రబాబు అరెస్ట్ హేయమైన చర్య
- ఎఫ్ఐఆర్ లో కనీసం పేరు లేకుండా అరెస్టు చేయడం దారుణం
- తాడేపల్లి కొంప నుంచి ఆదేశాలతోనే రాష్ట్రంలో తెదేపా శ్రేణుల అక్రమ అరెస్టులు,



**మడకశిర సెప్టెంబర్ 9 జనసూర్య శ్రీ :** అమరాపురం మండల కేంద్రం లో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న తన స్వగ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ ముమ్మాటికి అప్రజాస్వామికమని హేయమైన చర్య గా మాజీ ఎమ్మెల్యే కె.ఈరన్న అభివర్ణించారు . ఈరన్న ని హౌస్ అరెస్ట్ చేయడం తో ఇంటి ముందు కూర్చొని నల్ల బ్యాడ్జీలు ధరించి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. రాబోయే రోజుల్లో దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఎఫ్ ఐ ఆర్ లో కనీసం పేరు లేకుండా ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పకుండా పోలీసులు చంద్రబాబుని అరెస్ట్ చేయడం అత్యంత దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులే కాకుండా రాష్ట్ర ప్రజలు కూడా చంద్రబాబు నాయుడు అరెస్టుపై ఆందోళన చెందుతున్నారని కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసమే అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. తాడేపల్లి కొంప నుంచి వచ్చిన ఆదేశాలతోనే రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులను అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేస్తున్నారని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ప్రజా తిరుగుబాటు రానుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు అరెస్టును ఖండిస్తున్న మాజీ ఎమ్మెల్సీ



**మడకశిర సెప్టెంబర్ 9 జనసూర్య శ్రీ** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసినందుకు పట్టణంలోని బాలాజీ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి నేతృత్వంలో స్థానిక తెలుగు తమ్ముళ్లు శాంతియుతంగా నల్ల బ్యాడ్జిలతో నిరశన తెలిపారు. అయితే మడకశిర సిఐ సురేష్ బాబు ఎస్ఐ లోకేష్ వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సమయంలో గుండుమల తిప్పేస్వామితోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భక్తార్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కల్లమారి సర్పంచ్ నాగరాజు, నాయకులు ఆర్డబ్ల్యూఎస్ మల్లికార్జున రవి శేఖర్ రెడ్డి, తిమ్మరాజు, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## తిరుమల నడక మార్గంలో కంచె ఏర్పాటు.

సన్నాహాలు ప్రారంభించిన టీటీడీ.




**తిరుపతి ,సెప్టెంబర్ 09, (జన సూర్య శ్రీ ప్రతినిధి):-** తిరుమల నడక మార్గంలో భక్తుల రక్షణ చర్యలపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే భక్తులకు కర్రల పంపిణీకి టీటీడీ శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. కర్రలు ఇవ్వడంతోనే భక్తుల భద్రత, బాధ్యతలు తీరిపోయినట్టు కాదని, కొంత వరకూ ఆత్మ స్థైర్యాన్ని ఇచ్చేందుకు దోహదం చేస్తాయని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే.నడక దారి భక్తులు క్రూరమృగాల బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచిస్తున్నామని ఆయన అన్నారు.ఇప్పటికే మూడు నెలల కాలంలో ఐదు చిరుతలను టీటీడీ, అటవీఅధికారులు సంయుక్తంగా పని చేసి పట్టుకున్నారు. మరిన్ని చిరుతలు సంచరిస్తున్నాయని సీసీ కెమెరాల ద్వారా పసిగట్టారు. దీంతో నడక దారి భక్తులకు రక్షణ కల్పించేందుకు కంచె ఏర్పాటుకు టీటీడీ కసరత్తు చేస్తోంది.ఇనుప కంచె ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతిని టీటీడీ కోరింది.అయితే కంచె ఏర్పాటు చేయడం వల్ల చిరుతల నుంచి రక్షణ కల్పించినట్టు అవుతుందనే అభిప్రాయాన్ని అటవీశాఖ అధికారులు కొట్టి పారేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 12న ఎక్స్‌పర్ట్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. అలిపిరి, శ్రీవారి మెట్టు నడకమార్గాల్లో పర్యటించి నివేదిక అందజేస్తారని సమాచారం. ఈ కమిటీ నివేదిక ఆధారంగా నడక మార్గాల్లో ఎలాంటి చర్యలు చేపట్టాలో టీటీడీ నిర్ణయం తీసుకునే అవకాశం వుంది. మరోవైపు ఆపరేషన్ చిరుత కార్యక్రమాన్ని అటవీశాఖతో కలిసి టీటీడీ కొనసాగిస్తోంది. భక్తుల భద్రతే మొదటి ప్రాధాన్యం కింద చిరుతలను పట్టుకుంటామని టీటీడీ ఉన్నతాధికారులు చెప్పడం విశేషం.

## పామిడి లో 5.25 కోట్ల తో ఆసుపత్రి ప్రారంభోత్సవం



ముఖ్య అతిథిగా హాజరైన గుంతకల్ ఎమ్మెల్యే వై వెంకట్రాంరెడ్డి, ఎంపీ తలరి రంగయ్య

**పామిడి సెప్టెంబర్ 9 (జన సూర్య శ్రీ ):-** పామిడి పట్టణం లో 5.25 కోట్ల రూపాయల వ్యయంతో 30 పడకల ఏరియా ఆసుపత్రి ని గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు వై వెంకట్రాం రెడ్డి , అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య. ప్రారంభించారు. అనంతరం వీరు మాట్లాడుతూ పామిడి పట్టణంలో గత ప్రభుత్వం లో హాస్పిటల్ నిర్మించలేక పోయారన్నారు. పామిడి పట్టణంలో ఉన్న ప్రజలు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఈ ప్రభుత్వం హాస్పిటల్ నిర్మించడమైనదన్నారు.

ఈ కార్యక్రమానికి ఏ డి సి సి చైర్మన్ లికిత , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి , జడ్పీటీసీ శోభా మధుసూదన్ రెడ్డి , ఎంపీపీ భోగతి మురళి మోహన్ రెడ్డి హాస్పిటల్ చైర్మన్ బోయ రామచంద్ర వెంకట్రాంరెడ్డి సునీల్ రెడ్డి ఎద్దులపల్లి రామకృష్ణారెడ్డి మైనార్టీ కన్వీనర్ రజాక్ పార్థీశ్వర్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి చుక్కల సూరి సర్పంచ్లులు , ఎంపీటీసీలు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం అయినది

# చంద్రబాబు స్కిల్డ్ క్రిమినల్ .. ఎమ్మెల్యే అనంత

బాబు హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో నిధులు స్వాహా
షెల్ కంపెనీలు సృష్టించి రూ.కోట్ల నిధులు మళ్లింపు
అడ్డంగా దొరికిపోయినా బుకాయింపులా?
చట్టానికి చంద్రబాబేమీ అతీతుడు కాదు
అరెస్ట్ సంగతి తెలిసే కొన్ని రోజులుగా సింపతీ రాజకీయాలు
జగన్ బటన్ నొక్కితే ప్రజల ఖాతాల్లోకి డబ్బులు
చంద్రబాబు పాలనలో బటన్ నొక్కితే తిరిగి ఆయన ఖాతాలోకే నిధులు
పూర్తి ఆధారాలు ఉండడం వల్లే చంద్రబాబును అరెస్టు చేశారు
అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ






**అనంతపురం, సెప్టెంబర్ 09 : జన సూర్య శ్రీ :** స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం అనేది చంద్రబాబు చాలా స్కిల్డ్‌గా చేసిన స్కాం అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆయనో స్కిల్డ్ క్రిమినల్ అని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగుల పేరుతో నిధులు దోపిడీ చేశారని చెప్పారు. శనివారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉండి చేసిన అతి పెద్ద స్కాం స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం అని అన్నారు. షెల్ కంపెనీల ద్వారా రూ.371 కోట్లను మళ్లించారని, ఇందులో అంతిమ లబ్ధిదారుడు చంద్రబాబేనని అని తేలిందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక బటన్ నొక్కితే నిధులు ప్రజల ఖాతాల్లో జమ అవుతుంటే.. చంద్రబాబు పాలనలో ఆయన బటన్ నొక్కితే నిధులన్నీ మళ్లీ ఆయన ఖాతాలోకే వచ్చాయనడానికి స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం నిదర్శనమని అన్నారు. ఈ స్కాంలో తన రాజకీయ అనుభవాన్నంతా వాడుకున్నారని తెలిపారు. సీమెన్స్ కంపెనీ పేరుతో దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. రూ.3365 కోట్లతో ప్రాజెక్ట్ అని చెప్పి అందులో 10 శాతం వాటా ప్రభుత్వానిదని, 90 శాతం వాటా సీమెన్స్ కంపెనీ భరిస్తుందని మాయమాటలు చెప్పారన్నారు. యువతకు నైపుణ్యం పేరుతో షెల్ కంపెనీలు సృష్టించి రూ.371 కోట్ల నిధులు మళ్లించి చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంలో స్కిల్ క్రిమినల్‌గా చంద్రబాబు వ్యవహరించారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో నోట్‌ఫైల్ పేరుతో కేబినెట్‌లోకి తెచ్చారని, ఆ తర్వాత డబ్బులు కాజేసే ప్లాన్ చేశారన్నారు. చంద్రబాబు సూచనతోనే నిధుల విడుదల జరిగిందని అన్నారు. 2017%--%2018లోనే జీఎస్టీ అధికారులు నిధుల మళ్లింపును బయటపెట్టాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వంతో తమ కంపెనీ ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని సాక్షాత్తూ సీమెన్స్ కంపెనీ చెప్పిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పక్కాగా నిధులను చంద్రబాబు దోపిడీ చేశారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం అంతా మోసాలేనని అన్నారు. ఈ రోజు అడ్డంగా దొరికిపోయి బుకాయిస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో 'లాస్ట్ రిసీవర్ ఆఫ్ ద మనీ' చంద్రబాబేనని అధికారుల విచారణలో తేలిందని తెలిపారు. అన్ని ఆధారాలు ఉండబట్టే చంద్రబాబును అరెస్ట్ చేశారని అన్నారు. గతంలో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని స్టేలు తెచ్చుకున్న చరిత్ర చంద్రబాబుదని తెలిపారు. దేశంలో ఎవరూ తెచ్చుకోనన్ని స్టేలు తెచ్చుకున్న ఘనత చంద్రబాబుదన్నారు. అనేక కేసుల్లో ఈ రోజుకీ విచారణ జరగకుండా చేస్తున్నారన్నారు. తాను అరెస్ట్ అవుతానని తెలిసే పక్కాప్లాన్ ప్రకారం రాయలసీమలో పర్యటిస్తూ చంద్రబాబు సింపతీ రాజకీయాలు చేశారని అన్నారు. ప్రభుత్వాన్ని బెదిరించే ప్రయత్నం చేశారని తెలిపారు. చంద్రబాబేమీ చట్టానికి అతీతుడు కాదని స్పష్టం చేశారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే ఎల్లో మీడియా కూడా ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని, ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన బాధ్యత చంద్రబాబుదేనని అన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన స్కాంలలో ఇది ఒకటి మాత్రమేనన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం జరిగిన గత ప్రభుత్వంలోని మంత్రివర్గంలో బీజేపీ ఉందని, ప్రభుత్వానికి జనసేన మద్దతుగా ఉందన్నారు. ఈ స్కాంలో అప్పటి మంత్రివర్గం బాధ్యత కూడా ఉందన్నారు. చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం తమకు లేదని, చట్టం తన పని తాను చేసుకెళ్తోందని స్పష్టం చేశారు.

# 44.4 కోట్లతో దశాబ్దాల కల నెరవేర్చిన ముఖ్యమంత్రి - ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



**తనకల్లు/ గాండ్లపెంట సెప్టెంబర్ 9 జనసూర్య శ్రీ:** గాండ్లపెంట మండల కేంద్రంలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దారెడ్డి గాండ్లపెంట మండలానికి రూ. 44.4 కోట్లతో హంద్రీనీవా ఎత్తిపోతల పథకం మంజూరైన సందర్భంగా పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాండ్లపెంట మండలానికి దశాబ్దాలుగా కలగానే ఉన్న హంద్రీనీవా జలాలను అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి . 44.4 కోట్ల రూపాయలను ఎత్తిపోతల పథకం ద్వారా నల్లచెరువు మరియు గాండ్లపెంట మండలంలో గల ప్రతి చెరువును హంద్రీనీవా జలాలతో నింపేందుకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కి రైతు సోదరులందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలోనే కృష్ణా జలాలను రాష్ట్రంలో ఉన్న ప్రతి చెరువుకు నీటిని అందించాలన్న ఉద్దేశంతో హంద్రీనీవా కాలువలను దాదాపు 80% పైగా పనులు పూర్తి చేశారన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత 20% పనులు పూర్తి చేయకుండా మరుగున పడేసారన్నారు. మహానేత తనయుడు అధికారం చేపట్టిన వెంటనే పనులు పునః ప్రారంభించారన్నారు. మరి నేడు రైతుల పక్షపాతన రైతు నాయకుడిగా గాండ్లపెంట మండలానికి నీటిని అందించే దిశగా ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశారన్నారు. ఈ పథకం ద్వారా నల్లచెరువు ప్రాంతంలో కొన్ని చెరువులకు నీటిని అందించడంతోపాటు గాండ్లపెంట మండలం పూర్తి యశస్యశ్యామలంగా గతంలో ఉన్న నీటి కొరత నుండి విముక్తి కలిగించారన్నారు. ఇలాంటి మహా నాయకుడికి ధన్యవాదాలు చెప్పేందుకు రేపు నల్ల చెరువు మండలం శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి దేవస్థానం స్వామివారి ఆశీర్వాదంతో రైతు సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని చేపట్టడం జరిగిందన్నారు. కాబట్టి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ,రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చంద్రబాబు ఆరెస్ట్ ను ఖండించిన ఏపీ బీజేపీ చీఫ్ పురందీశ్వరీ.



**అమరావతి ,సెప్టెంబర్ 09 ,(జన సూర్య శ్రీ ప్రతినిధి):**-తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ ను ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందీశ్వరి ఖండించారు.ట్విట్టర్ వేదికగా ఆమె స్పందిస్తూ, శనివారం చంద్రబాబును అరెస్ట్ చేయడం జరిగిందని , సరైన నోటీసు ఇవ్వకుండా, ఎఫ్ఐఆర్ లో పేరు పెట్టకుండా, వివరణ తీసుకోకుండా, ప్రొసీజర్ ఫాలో కాకుండా ఆయనను అరెస్ట్ చేయడం సమర్థనీయం కాదని చెప్పారు. చంద్రబాబు అరెస్ట్ ను బీజేపీ ఖండిస్తోందని తెలిపారు.

## కేబినెట్ ని తప్పుదారి పట్టించిన బాబు

- ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డి



**కదిరి సెప్టెంబర్ 9 సూర్య శ్రీ :** కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి గ నేటి ఉదయం మాజీ ముఖ్యమంత్రి శ నారాచంద్రబాబు నాయుడు అరెస్టుపై స్పందిస్తూ స్కిల్ డెవలప్మెంట్ స్కాం ద్వారా ప్రభుత్వ ధనాన్ని రూ. 371 కోట్లను కొల్లగొట్టారన్నారు. రాష్ట్ర ప్రజలంతా దొంగ దొరికినాడు అని వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. సీమెన్స్ అన్న కంపెనీకి కూడా తెలియకుండా రూ. 3356 కోట్ల రూపాయలని పెట్టుబడి పెడుతుందని నమ్మించి ఇందులో 10 శాతం ప్రభుత్వం పెట్టుబడి పెడితే రూ. 3 వేల కోట్లు సిమెన్స్ పెట్టుబడి పెడుతుందని కేబినెట్ నే తప్పుదారి పట్టించి నమ్మించి తన బినామీ కంపెనీలకు ప్రభుత్వ ధనాన్ని మళ్లించిన ఘనుడు చంద్రబాబు నాయుడు అన్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల పాటు ఈ కేసును సీబీఐ విచారణ చేపట్టి అన్ని ఆధారాలు దొరికిన తర్వాతనే నేటి ఉదయం చంద్రబాబునాయుడుని సిబిఐ అధికారులు కస్టడీలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇది ఒకటే కాదు వారం రోజుల కిందట ఇన్కమ్ టాక్స్ అధికారులు కూడా అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పేదల ఇళ్లకు సంబంధించి దాదాపు రూ. 120 కోట్ల రూపాయలను పక్కదారి పట్టించారన్నారు. బాబు ఎప్పుడు మాట్లాడినా కూడా నన్ను ఎవరు పట్టుకోలేరు నేను ఎవరిని దొరకను ఎవరినైనా ఎలాగైనా మోసం చేస్తాము అన్న ధీమాతో చెప్తాడే తప్ప, నేనేనాడు తప్పు చేయలేదని మాట్లాడలేదన్నారు. రాబోయే రోజుల్లో ఇదే కేసులో సంబంధం ఉన్న ఆయన తనయుడు లోకేష్ బాబు పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజలకు సంబంధించిన ధనాన్ని లూటీ చేసిన మొత్తం కట్టించాలన్నారు. చంద్రబాబు నాయుడు ని మరియు ఆయనకు మద్దతిస్తున్న పవన్ కళ్యాణ్ వారితో ఒక పార్టీలందరూ కూడా సమాధానం చెప్పాలన్నారు. ఇవి రెండు కూడా సముద్రంలో నీటి బొట్టు లాంటివి ఇలాంటి స్కాములు ఎన్నో చేశారని, రాజధాని ప్రాంతంలో భూసేకరణ, రాజధాని అభివృద్ధి పేరుతో చేసిన స్కాములు అయితే నేమి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి అని అవన్నీ కూడా కక్కించాలని డిమాండ్ చేశారు.

## చిన్న నాగులకు ప్రత్యేక పూజలు

పాల్గొన్న మాజీ మార్కెట్ చైర్మన్ దంపతులు



**కనేకల్ జనసూర్య శ్రీ సెప్టెంబర్ 09 :** కనేకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చిన్ననాగుల కట్ట దేవాలయం నందు శ్రావణమాసం సందర్భంగా. ఉరవకొండ రోడ్డు యూత్ ఆధ్వర్యంలో గంగ పూజ, పంచామృత అభిషేకం తదితర పూజలు నిర్వహించి

అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉషారాణి. కాంట్రాక్టర్ జయరాం రెడ్డి పాల్గొని తన వంతు సాయంగా ఈ అన్నదాన వితరణకు 15 వేలు రూపాయలు ఇచ్చారు.వందల మంది భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఉరవకొండ రోడ్ యువత అఖిల్ చంద్ర, శేఖర్,రాజు తిమ్మప్ప, వీరేష్, కార్తీక్, సాయి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు దుర్మార్గం

కలేకుర్తి సుదర్శన్



**కనేకల్ జనసూర్య శ్రీ సెప్టెంబర్ 09:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు అప్రజాస్వామికంగా, దుర్మార్గంగా సాగిందని . తెదేపా సీనియర్ నాయకుడు సుదర్శన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని నిరసన వ్యక్త పరుస్తారు. ఈయన పోలీస్ స్టేషన్ తరలించారు. సందర్భంగా సుదర్శన్ లాలెప్ప మరియప్ప మాట్లాడుతూ . అరెస్టు చేసి దాదాపు ఎనిమిది గంటలు గడుస్తున్నా స్టేషన్లో నిర్బంధించడం విడ్డూరంగా ఉందన్నారు.45 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ అనుభవం, 14 సంవత్సరాలపాటు.ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబును పోలీసులు దారుణమైన రీతిలో తెల్లవారుజామున అరెస్టు చేయడానికి రావడంపై ఆయన మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అరెస్టు జరిగిందన్నారు. చంద్రబాబు అరెస్టును ప్రతి తెలుగు జాతి పౌరుడు రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. హై సెక్యూరిటీ ఉన్న ప్రముఖుల్లో ఒకరైన చంద్రబాబును అరెస్ట్ చేయడాని తీవ్రంగా ఖండించారు. ఎందుకు అరెస్టు చేస్తున్నారని చంద్రబాబు అడిగినప్పటికీ పోలీసులు డొంక తిరుగుడు సమాధానాలు చెప్పారన్నారు. ఎఫ్ఐఆర్ లో చంద్రబాబు నాయుడు పేరు ప్రస్తావన లేనప్పటికీ అరెస్టు చేయడానికి పోలీసులు చూపిన ఉత్సాహం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబుకు ఉన్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లండన్ నుంచి వేధింపులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు జీతం తీసుకుంటూ జగన్ కు ప్రయోజనం చేకూర్చేందుకు దుర్మార్గమైన విధానాలు అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆనంద రాజులు. బీటీ రమేష్. నాగభూషణ. గోపాల్. చాంద్ భాషా. ముజ్జు. బసవరాజు ఆది. తదితరులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు.



**లేపాక్షి ,సెప్టెంబర్ 9, (జన సూర్య శ్రీ):**- మండల కేంద్రమైన లేపాక్షి పాతూరు లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా హిందూపురం పట్టణంలోని మేళాపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వైకాపా నాయకులు గుడ్డం పల్లి వేణు రెడ్డి విచ్చేసి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేణు రెడ్డిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివ, వైకాపా నాయకులు నారాయణస్వామి, చౌడేష్, మునేంద్ర, వెంకటేశులు, గంగప్ప, రామకృష్ణ ,సురేష్, నాగరాజు, క్రిష్టప్ప, నరేష్, సైకిల్ షాప్ నాగరాజు ,లక్ష్మన్న, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే చంద్రబాబు పోరాటం.



నారా భువనేశ్వరి.

**విజయవాడ ,సెప్టెంబర్ 9, ( జన సూర్య శ్రీ ప్రతినిధి ):**- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్పందించారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. భర్తను రక్షించాలని, ఆయనకు మనోధైర్యం ఇవ్వాలని దుర్గమ్మను కోరా మన్నారు. చంద్రబాబు రాష్ట్ర ప్రజల బాగు కోసం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక బిడ్డకు మనసు బాగాలేనప్పుడు తల్లిదండ్రుల వద్దకు వెళ్తారు. అందుకే నా బాధ చెప్పుకోవడానికే అమ్మవారి దగ్గరకు వచ్చా నని తెలిపారు. చంద్రబాబు పోరాటం ప్రజల స్వేచ్ఛ కోసమేనన్నారు. చేయి చేయి కలిపి ప్రజలంతా ఏకమవ్వాలని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. ఆమెతో పాటు కనకదుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ, అందరి ఆశీస్సులు మా కుటుంబానికి కావాలి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. రాత్రికి రాత్రే చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయ మని పేర్కొన్నారు. చంద్రబాబు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం శ్రమిస్తున్నార అన్నారు. ఏపీని వదిలేసి ముఖ్యమంత్రి విదేశాల్లో తిరుగుతున్నాడు. అది మన దౌర్భాగ్యం. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలుపుదామని పిలుపునిచ్చారు.


## చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా రాస్తారోకో కందికుంట వెంకటప్రసాద్



**తనకల్లు/ కదిరి సెప్టెంబర్ 9 జనసూర్య :** సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు శనివారం ఆందోళన నిర్వహించారు. ఇందులో భాగంగా కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కదిరి,హిందూపూర్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా ,రాస్తారోకో నిర్వహించారు.దీంతో ప్రధాన రహదారులలో ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ప్రయాణికులు పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. ఈ సందర్భంగా ,పోలీసులు జోక్యంచేసుకొని ధర్నా చేస్తున్న తెలుగుదేశం శ్రేణులను అరెస్టు చేశారు. అంతటితో ఆగని టిడిపి శ్రేణులు కళ్ళకు నల్ల గుడ్డతో గంతలు కట్టుకుని స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. పథకం ప్రకారమే పోలీసులు చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేశారు అన్నారు. లండన్ నుండే జగన్ డైరెక్షన్లో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల పార్టీ కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి బీసీ సెల్ సోంపాలెం నాగభూషణం పర్వీన్ భాను మా భాష తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

## గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం చట్టవిరుద్ధం.

సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం నాగేశ్వరరావు.




**అమరావతి, సెప్టెంబర్ 9,( జనసూర్య శ్రీ ప్రతినిధి):**- తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం, చట్ట విరుద్ధమని సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు ఆరోపించారు. గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం, దర్యాప్తు చేపట్టడం చట్టవిరుద్ధమని చెప్పారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ(సి) ప్రకారం గవర్నర్ అనుమతి తప్పనిసరని వెల్లడించారు. ఈ విషయంలో స్పష్టత కరవైందన్నారు. ఒకవేళ గవర్నర్ అనుమతి తీసుకుని ఉంటే ఆ పత్రాలు చూపించాల్సి ఉంటుందని నాగేశ్వరరావు తెలిపారు. గవర్నర్ అనుమతి లేకపోతే దర్యాప్తు చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు. గవర్నర్ అనుమతి లేకుండా అదుపులోకి తీసుకుంటే అక్రమ నిర్బంధం అవుతుందని తెలిపారు. ఆ చర్యకు పాల్పడిన పోలీసు అధికారులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## పెద్దరాసు ముందస్తు అరెస్టు.



**పుట్టపర్తి సెప్టెంబర్ 9 జనసృశ్రీ :**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను నంద్యాలలో అదుపులోకి తీసుకొన్న సిఐడి.రాష్ట్ర వ్యాప్తంగా హై అలర్ట్,ఆందోళనలు చేయకుండా టిడిపి నేతల ముందస్తు అరెస్ట్ లు నిర్వహించిన విషయం తెలిసిందే అందులో భాగంగాశ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలంలో లితెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెద్దరాసు సుబ్రమణ్యం ను ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసిన స్థానిక పోలీసులు. వీరిలో ఎస్సై నరసింహుడు,రమేష్, మోహన్ రెడ్డి , మరియు పోలీసు సిబ్బంది.



# ఇండియన్-2 రిలీజయ్యేది అప్పుడేనా?

శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఇండియన్-2 సినిమాకు రిలీజ్ డేట్ కన్ఫర్మ్ అయిందని చెన్నై టాక్. కమల్‌హాసన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. దర్శకుడు శంకర్ రోబో సీక్వెల్ తర్వాత ఏడాది గ్యాప్‌లోనే ఈ సినిమాను పట్టాలెక్కించాడు. కొంత వరకు షూటింగ్ కూడా జరిగింది. కానీ పలు కారణాల వల్ల ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయిపోయింది. మళ్లీ ఎన్నో అంతరాయాల తర్వాత గతేడాది సెప్టెంబర్‌లో ఇండియన్-2 సినిమా షూటింగ్ పునఃప్రారంభమైంది. అప్పటి నుండి షూటింగ్ యథావిధిగా జరుగుతుంది. శంకర్ ఓ వైపు గేమ్ చేంజర్ తెరకెక్కిస్తూనే.. మరోవైపు ఇండియన్-2 సినిమాను పూర్తి చేస్తున్నాడు.

కాగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ ఫిక్స్ అయిపోయిందని తమిళ మీడియా కోడై కూస్తుంది. ఈ సినిమాను శంకర్ ఇండిపెండెన్స్ డే సందర్భంగా వచ్చే ఏడాది ఆగస్టు 15న రిలీజ్ చేయాలని నిర్ణయం తీసుకున్నాడట. అంటే ఈ సినిమా గురువారం రిలీజవుతుంది. ఆ రోజు ఎలాగూ పబ్లిక్ హాలీడే. ఆ తర్వాత వీకెండ్ మూడు రోజులు. ఇలా సినిమాకు పర్‌ఫెక్ట్ టైమ్ ఇదే అని భావించి శంకర్ ఆ నిర్ణయం తీసుకున్నాడట. కమల్ సహా ఇండియన్-2 బృందం మొత్తం అదే సరైన డేట్ అని భావిస్తున్నారట. త్వరలోనే దీన్ని అఫిషియల్‌గా కూడా ప్రకటించబోతున్నట్లు ఇన్‌సైడ్ టాక్. ఇక ఈ సినిమాకు సంబంధించిన కీలక భాగం షూటింగ్ మొత్తం కంప్లీట్ అయిపోయిందట. కొంత మైనర్ పార్ట్ మాత్రమే మిగిలుందట. అది కూడా రెండు, మూడు నెలల్లో పూర్తవుతుందని సమాచారం. ఆపై వీఎఫ్ఎక్స్ పనుల్లో మేకర్స్ మునిగిపోనున్నారట. కాగా ఈ సినిమా షూటింగ్ ఫుటేజీ మొత్తం దాదాపు 6గంటలు వచ్చిందని.. దాంతో ఈ సినిమాను రెండు పార్టులుగా తెరకెక్కిస్తున్నట్లు ఆ మధ్య పుకార్లు షికారు చేశాయి. అయితే అందులో ఎలాంటి నిజం లేదని.. ఒక్క పార్టుగానే సినిమా రిలీజవుతుందని తెలుస్తుంది. అంతే కాకుండా ఈ డేట్ గేమ్ చేంజర్‌కు కూడా బాగా కలిసొచ్చే చాన్స్ ఉంది ఇండియన్-2కు ఎలాగో ఏడాది టైమ్ ఉంది గనుక.. శంకర్ గేమ్ చేంజర్‌ను ముందుకు జరిపే చాన్స్ ఉంది. అన్ని అనుకున్నట్లుగా కుదిరితే సమ్మర్‌లో గేమ్ చేంజర్ సినిమాను రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇక ఇప్పటికే మెగా ఫ్యాన్స్ శంకర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అప్‌డేట్‌లు ఇవ్వడం లేదు. రిలీజ్ డేట్ చెప్పడం లేదు. అసలు షూటింగ్ ఎక్కడి వరకు వచ్చిందన్న క్లారిటీనే లేదు. ఒక స్టార్ హీరో సినిమాను హ్యాండిల్ చేసే పద్ధతి ఇదేనా అని గుర్రమంటున్నారు. ఇదే విషయం దిల్‌రాజు అడిగితే.. తన చేతులో ఏమి లేదు.. మొత్తం శంకర్ చేతుల్లోనే ఉందనే విధంగా స్పందించాడు. ఇలాంటి టైమ్‌లో ఈ రూమర్ బయటకు రావడం



# ఫ్యాన్స్‌కు మరో పండుగ లాంటి న్యూస్?

ప్రస్తుతం భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పాన్ ఇండియా రేంజ్ హీరోగా కొనసాగుతున్న ప్రభాస్ ఫ్యాన్స్ గత కొంతకాలం నుంచి మాత్రం పెద్దగా సంతోషంగా లేరు. ఎందుకంటే బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ హిట్టు కొట్టిన ప్రభాస్ ఆ తర్వాత చేసిన సినిమాలతో మాత్రం వరుసగా అట్టర్ ఫ్లాప్ లు చవిచూస్తూనే ఉన్నాడు.ఏకంగా భారీ బడ్జెట్ తో భారీ అంచనాల మధ్య ప్రేక్షకులు ముందుకు వస్తున్న సినిమాలు ఎక్కడ ప్రేక్షకాదరణకు నోచుకోలేకపోతున్నాయి అని చెప్పాలి. అంతేకాదు ఒక్కో సినిమాకి ప్రభాస్ దాదాపు రెండేళ్ల సమయం తీసుకుంటూ ఉండటంతో.. ఇక రెబల్ స్టార్ ఫ్యాన్స్ అందరూ కూడా మరింత చిరాకు పడుతున్నారు అని చెప్పాలి. మొన్నటికి మొన్న వచ్చిన ఆది పురుష్ సినిమా కూడా ఎన్నో విమర్శలు ఎదుర్కొంది. అయితే ఇప్పుడు ప్రభాస్ అభిమానుల ఆశలన్నీ కూడా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సలార్ సినిమా పైనే ఉంది ఇక ఈ సినిమాకు సంబంధించి విడుదలైన టీజర్ కూడా ప్రేక్షకులలో అంచనాల పెంచేసింది. అయితే ఇక ఈ సినిమాను సెప్టెంబర్ 28వ తేదీన విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఇలా అభిమానులు అందరూ కూడా సినిమా విడుదల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో.. ఇక సలార్ సినిమా వాయిదా వార్తలు అభిమానులు అందరిని కూడా ఆందోళన కలిగిస్తున్నాయి అని చెప్పాలి. అయితే ఇలా విడుదల వాయిదా పడుతుందని వార్తలు వస్తూ ఫ్యాన్స్ ని ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో.. మరో ఆసక్తికర న్యూస్ వైరల్ గా మారిపోయింది. సలార్ సినిమా తర్వాత ప్రభాస్ చేయబోయే స్పిరిట్ మూవీ ని కేవలం ఆరు నెలల్లోనే కంప్లీట్ చేయాలని డిసైడ్ అయ్యాడట రెబల్ స్టార్. సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ మూవీనీ ఆరు నెలల్లో కంప్లీట్ చేయాలని ముందే కండిషన్ పెట్టాడట. సలార్ రిలీజ్ అయిన వెంటనే స్పిరిట్ ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా స్టార్ట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది చివరి షూటింగ్ మొదలుపెట్టి.. ఇక దసరా లోపు సినిమా విడుదల చేయాలని ప్లానింగ్ లో ఉన్నారట. ఈ విషయం తెలిసి ప్రభాస్ ఫ్యాన్స్ తెగ సంతోష పడిపోతున్నారు.



# ఆనంద్ దేవరకొండ ‘గం గం గణేశా’

దొరసాని సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి.. మిడిల్‌క్లాస్ మెలోడీస్ పుష్పకవిమానం సినిమాలతో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ఆనంద్ దేవరకొండ. ఇక ఈ ఏడాది బేబి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటిస్తోన్న కొత్త చిత్రం ‘గం..గం..గణేశా’ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇదిలా ఉండగా.. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను డిజిటల్‌గా సమంతా లాంఛ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్‌కు సంబంధించి మేకర్స్ మరో అప్‌డేట్ ఇచ్చారు. కొంపల్లిలోని రాయచందాని మాల్ లో ఈ ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. దీనితో పాటు ఆనంద్ దేవరకొండ మాట్లాడిన ఒక వీడియోను వదిలారు. ఈ వీడియోలో ఆనంద్ మాట్లాడుతూ.. ఈ ఇయర్ బేబితో నాకు భారీ బ్లాక్ బస్టర్‌ను అందించారు. నా తదుపరి చిత్రం గం..గం..గణేశా. ఈ సినిమా ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్ కొంపల్లిలోని రాయచందాని మాల్‌లో జరుగుతుంది. నాతో పాటు మీరు వచ్చి ఈ ఈవెంట్‌ను సక్సెస్ చేయండంటూ చిన్న దేవరకొండ తెలిపాడు.



# గోపీచంద్, శ్రీను వైట్ల కాంబోలో కొత్త చిత్రం ప్రారంభం

యాక్షన్ హీరో ఇమేజ్ తో వరుసగా సినిమాలు చేస్తున్న గోపీచంద్... తాజాగా దర్శకుడు శ్రీను వైట్లతో జట్టు కట్టాడు. గోపీచంద్, శ్రీను వైట్ల కాంబినేషన్ లో కొత్త చిత్రం నేడు ప్రారంభమైంది. హైదరాబాదులో ఈ చిత్రం ముహూర్తం కార్యక్రమాలు జరుపుకుంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఓపెనింగ్ షాట్ కు క్లాప్ కొట్టారు. ప్రముఖ నిర్మాత నవీన్ యెర్నేని కెమెరా స్విచాన్ చేశారు. గోపీచంద్ ఈ సినిమాలో కొత్త లుక్కుతో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్ పై వేణు దోనెపూడి నిర్మిస్తున్నారు. శ్రీను వైట్ల... కొన్ని చిత్రాల పరాజయం తర్వాత బాగా విరామం తీసుకుని తన ట్రేడ్ మార్కు సబ్జెక్టును సిద్ధం చేసుకుని రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది. కాగా ఈ చిత్రానికి ‘విశ్వమ్’ అనే టైటిల్ ఫిక్స్ చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది.

Printer,Publisher and owned by: OGETI BHASKARA, printed at M/S Bhaskara publications,Bhairava nagar,anantapuramu, Andhra Pradesh,Published from Dno 5/134, 7th cross, Bhairava nagar,anantapuramu,515001. State editor:ogeti BhaskaraCell :9440520683Email.bhaskar.ogeti@gmail.com R.N.I.no-APTEL16159